www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 119 | శనివారం 16, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



వార్త 2లో

## రాజస్థాన్ సీఎంగా భజన్‌లాల్ శర్మ ప్రమాణ స్వీకారం



# ట్రాఫిక్ ఆపొద్దు..

- సీఎం కాన్వాయ్‌తో ప్రజలకు ఇబ్బంది రానివ్వొద్దు
- పోలీస్ నియామకాలపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..
- వారికి ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

2లో



## నిర్బంధ పాలన నుంచి ప్రజలకు విముక్తి

ప్రజాకవి కాళోజీ కవితతో గవర్నర్ ప్రసంగం ప్రారంభం
గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థపై దృష్టి పెట్టాలి
గత ప్రభుత్వ హయాంలో పదేళ్ళు నిర్బంధ పాలన

వార్త 2లో



వార్త 2లో

## ఎమ్మెల్యే నిధిని రూ.7 కోట్లకు పెంచిన ఢిల్లీ ప్రభుత్వం..

# భద్రతా వలయంలో పార్లమెంట్ భవనం..

### డేగ కళ్లతో పహారా కాస్తున్న సిబ్బంది

ఢిల్లీలోని భారత పార్లమెంట్ భవనం భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. మొన్న జరిగిన భద్రతా ఉల్లంఘన ఘటనతో కేంద్ర బలగాలు అలర్ట్ అయ్యారు. ఈ మేరకు పార్లమెంట్ ఆవరణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఢిల్లీలోని భారత పార్లమెంట్‌లో భారీ భద్రతాలోపం బయటపడిన విషయం తెలిసిందే.



వార్త 2లో

## నందినగర్ ఇంటికి చేరుకున్న కేసీఆర్.. దిష్టి తీసి హారతితో స్వాగతం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సోమాజిగూడ యశోద ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. నేరుగా నందినగర్‌లోని తన సొంతింటికి వెళ్లారు. సొంతింటికి చేరుకున్న కేసీఆర్‌కు సాంప్రదాయ పద్ధతిలో దిష్టి తీసి, హారతితో ఇంట్లోకి స్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్ తన ఇంట్లోకి అడుగుపెట్టారు.కేసీఆర్‌కు ఎడమకాలి తుంటి ఫ్రాక్చర్ కావడంతో యశోద ఆస్పత్రిలో ఆయనకు శస్త్ర చికిత్స నిర్వహించిన విషయం తెలిసిందే. వారం రోజుల పాటు చికిత్స అనంతరం కోలుకున్న నేపథ్యంలో కేసీఆర్‌ను శుక్రవారం ఉదయం డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా తనకు చికిత్స అందించిన డాక్టర్లు, నర్సులు సహా యశోద సిబ్బందికి కేసీఆర్ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. తన కోసం వచ్చిన అభిమానులకు అభివాదం చేశారు.



వార్త 2లో

## ప్రభుత్వ విప్‌లుగా నలుగురి నియమించిన రేవంత్ రెడ్డి

## కేసీఆర్‌కు వై కేటగిరి భద్రత కేటాయించిన ప్రభుత్వం

హైదరాబాద్,



మాజీ సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ప్రభుత్వం భద్రత కుదించింది. ఆయనకు వై కేటగిరి' భద్రతను ప్రభుత్వం కేటాయించింది. మాజీ మంత్రులకు 2o2 భద్రతను పోలీస్ శాఖ కేటాయించింది. మాజీ ఎమ్మెల్యేలకు పూర్తిగా భద్రత తొలగించింది. వారికి కేటాయించిన గన్‌మెన్లను పోలీసు ఉన్నతాధికారులు వెనక్కి పిలిపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎవరెవరికి భద్రత అవసరమనే అంశంపై.. ఉన్నతాధికారులతో సమీక్షించి అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. ఇంటెలిజెన్స్ నివేదిక మేరకు గన్‌మెన్లను పోలీసు శాఖ కేటాయించనుంది.



వార్త 2లో

## అప్పుడు కచ్చితంగా కాంగ్రెస్‌కు మద్దతిస్తా : మల్లారెడ్డి



వార్త 2లో

## పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తులు ఉండవు

### కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా రాష్ట్ర బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో పొత్తులపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

## భార్యా, పిల్లలను తుపాకీతో కాల్చి.. కలెక్టర్ గన్‌మెన్ ఆత్మహత్య



వార్త 2లో

## ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగలేదు...

### ఈటల సంచలన వ్యాఖ్యలు



వార్త 2లో

## మీ ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,



క్లిష్ట సమయంలో దేశ నలుమూలల నుంచి బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ పట్ల ప్రేమాభిమానాలు కనబర్చినందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కృతజ్ఞతలు తెలిపారు. యశోద హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత కేసీఆర్ నంది నగర్‌లోని తన నివాసానికి చేరుకున్న నేపథ్యంలో కవిత 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. తుంటి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమై యశోద హాస్పిటల్ నుంచి కేసీఆర్ డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు.



# రాజస్థాన్ సీఎంగా భజన్‌లాల్ శర్మ ప్రమాణ స్వీకారం

**రాజస్థాన్, అక్షిత ప్రతినిధి :**

రాజస్థాన్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి గా భజన్‌లాల్ శర్మ ప్రమాణస్వీకారం చేశారు. జైపూర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గవర్నర్ కల్‌రాజ్ మిశ్రా.. భజన్‌లాల్‌తో ప్రమాణం చేయించారు. ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రులుగా దియా కుమారి, ప్రేమ్ చంద్ బైర్వాల ప్రమాణం చేశారు. మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు.

# ఎమ్మెల్యే నిధిని రూ.7 కోట్లకు పెంచిన ఢిల్లీ ప్రభుత్వం..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ ప్రభుత్వం ఎమ్మెల్యే నిధిని రూ.4 కోట్ల నుంచి రూ.7 కోట్లకు పెంచింది. అదే సమయంలో ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలు రూ.10 కోట్లకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు శుక్రవారం ఎమ్మెల్యే నిధులను పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంత్రి సౌరభ్ భరద్వాజ్ సభలో ఎమ్మెల్యే నిధులను పెంచడంపై సమాచారం అందించారు. ఎమ్మెల్యే నిధులను రూ.4 కోట్ల నుంచి రూ.7 కోట్లకు పెంచినందుకు సభ ద్వారా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ముప్పై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్పీకర్ సభ్యులకు, ఢిల్లీ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యే అజయ్ మహావార్ ఇచ్చిన నోటీసును స్వీకరించేందుకు స్పీకర్ నిరాకరించారు. సబ్జెక్ట్ లిస్టులో పొందుపరిచిన అంశాలు తప్ప మరే ఇతర అంశాలు తీసుకోబోమని స్పీకర్ తెలిపారు.

# ప్రభుత్వ విప్‌లుగా నలుగురి నియమించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీలో ప్రభుత్వ విప్‌ల నియామకానికి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. నలుగురిని ప్రభుత్వ విప్ లుగా నియమించింది. అద్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, జాటోత్ రామచంద్రనాయక్, బీర్ల ఐలయ్యలను విప్ లుగా నియమిస్తూ శుక్రవారం సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా తొలిసారి అసెంబ్లీకి ఎంపికైనవారే కావడం గమనార్హం. అయితే జిల్లాల్లో మంత్రుల పదవుల సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని విప్‌లను నియమించినట్లు స్పష్టం అవుతోంది. చీఫ్ విప్‌గా మల్‌రెడ్డి రంగారెడ్డి, వివేక్, వేముల వీరేశం పేర్లను ప్రభుత్వం పరిశీలిస్తుంది.

# అప్పుడు కచ్చితంగా కాంగ్రెస్‌కు మద్దతిస్తా : మల్లారెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ నుంచి బయటికి వస్తుండగా మాజీ మంత్రి మల్లారెడ్డికి తీన్మార్ మల్లన్న ఎదురుపడ్డారు. తీన్మార్ మల్లన్నను మల్లారెడ్డి ఆత్మీయంగా ఆలింగణం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి మధ్య అసక్తికర సంభాషణ జరిగింది. తీన్మార్ మల్లన్న మేడ్చల్‌లో పోటీ చేస్తే ఎవరో ఒక మల్లన్నే అసెంబ్లీలోకి వచ్చేవారని మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్‌కు శాసనసభలో ఎప్పుడైనా సభ్యులు తక్కువ అయితే మద్దతు ఇస్తావా అని మల్లారెడ్డిని తీన్మార్ మల్లన్న ప్రశ్నించగా.. కచ్చితంగా ఇస్తానని మల్లారెడ్డి తెలిపారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు తర్వాత అందరం ఒక్కటే అంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి ముక్తాయింపునిచ్చారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తులు ఉండవు

## కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా రాష్ట్ర బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో పొత్తులపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యనేతలు జిల్లా అధ్యక్షులు, ఇంచార్జ్ లు, పార్లమెంట్ ప్రబారీలు తదితరలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీజేపీ నేతలు, క్యాడర్‌కు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. డిసెంబర్ చివరి వారంలో తెలంగాణకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రానున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తులు ఉండవని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు.. ప్రచారం మాత్రమే అని కొట్టిపారేశారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని తేల్చిచెప్పేశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో సమాన పోరాటాలుంటాయన్నారు. లోక్‌సభలో అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. తెలంగాణలో రాజకీయంగా బీజేపీకి మంచి అవకాశముందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు క్యాడర్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సర్వే సంస్థలకు కూడా అందని విధంగా లోకసభ ఫలితాలుంటాయన్నారు. రేపటి నుంచి తెలంగాణలో వికసిత్ భారత్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర పథకాలను ప్రజల్లో తీసుకెళ్ళాలని కేడర్‌కు సూచించారు. కొత్తగా ఎన్నికైన 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తారన్నారు. తెలంగాణలో మూడోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడబోతోందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధించి అన్ని కమిటీల నియామకాలు పూర్తి చేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# భార్యా, పిల్లలను తుపాకీతో కాల్చి.. కలెక్టర్ గన్‌మెన్ ఆత్మహత్య

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు మండలం రామునిపట్లలో విషాదం చోటుచేసుకున్నది. భార్యా, ఇద్దరు పిల్లలతో సహా తుపాకీతో కాల్చుకుని కలెక్టర్ గన్‌మెన్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆకుల నరేశ్ అనే కానిస్టేబుల్ కలెక్టర్ గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన నరేశ్.. తన భార్య చైతన్య, కుమారుడు రేవంత్, కూతురు హిమశ్రీని తుపాకీతో కాల్చాడు. అనంతరం తానుకూడా కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆత్మహత్యకు గల కారణాల గురించి ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భద్రతా వలయంలో పార్లమెంట్ భవనం..

## దేగ కళ్లతో పహారా కాస్తున్న సిబ్బంది

**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీలోని భారత పార్లమెంట్ భవనం భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. మొన్న జరిగిన భద్రతా ఉల్లంఘన ఘటనతో కేంద్ర బలగాలు అలర్ట్ అయ్యారు. ఈ మేరకు పార్లమెంట్ ఆవరణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఢిల్లీలోని భారత పార్లమెంట్‌లో భారీ భద్రతాలోపం బయటపడిన విషయం తెలిసిందే. బుధవారం శీతాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో జీరో అవర్‌లో ఇద్దరు ఆగంతకులు లోక్‌సభలోకి ప్రవేశించి హంగామా సృష్టించారు. కలర్ స్మోక్ వదిలి ఎంపీలను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ ఘటనతో కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ భవనం వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. ఇందులో భాగంగానే పార్లమెంట్ ప్రాంగణంలో కేంద్ర బలగాలు పహారా కాస్తున్నారు. మళ్లీ ఎవరూ ఇలాంటి భద్రతా ఉల్లంఘనలకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. భవనం చుట్టు భద్రతా సిబ్బంది దేగ కళ్లతో పహారా కాస్తున్నారు. అక్కడికి వస్తున్న వారిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పార్లమెంట్ భవనం ఎంట్రీ పాయింట్ వద్ద పోలీసుల భద్రత విధుల్లో ఉన్న వీడియో ఏఎన్ఐ ట్విట్టర్‌లో పోస్టు చేసింది.



# నిర్బంద పాలన నుంచి ప్రజలకు విముక్తి

## ప్రజాకవి కాళోజీ కవితతో గవర్నర్ ప్రసంగం ప్రారంభం

## గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థపై దృష్టి పెట్టాలి

## గత ప్రభుత్వ హయాంలో పదేళ్ళు నిర్బంద పాలన

## ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళ సై ప్రసంగం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



పదేళ్ల నిర్బంధ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిందని గవర్నర్ తమిళిసై అన్నారు. శుక్రవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ప్రజాకవి కాళోజీ కవితతో గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మార్పు ఫలాలు ప్రజలకు చేరుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తొందర్లోనే అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొందన్నారు. గత ప్రభుత్వ నిర్వాహకంతో విద్యుత్ సంస్థలు రూ.81,516 కోట్లు అప్పుల్లో ఉందన్నారు. 50 వేల 275 కోట్ల నష్టంలో విద్యుత్ సంస్థ కొనసాగుతుందని... పౌర సరఫరాల శాఖ 56 వేల కోట్లు అప్పుల్లో ఉందన్నారు. దాడి తప్పిన ఆర్థిక వ్యవస్థపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. త్వరలో శాఖల వారీగా శ్వేత పత్రం విడుదల చేయనున్నట్లు చెప్పారు. గడిచిన తొమ్మిదిన్నర ఏళ్ళల్లో చాలా సంస్థలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు వ్యక్తుల కోసం పనిచేసాయని తెలిపారు. కార్య నిర్వాహక వ్యవస్థలో విలువలను పునరుద్ధరిస్తామని చెప్పారు. ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా తమ ప్రభుత్వం సమాన దృష్టితో చూస్తుందన్నారు. అనిచివేతకు, వివక్షకు గురైన ప్రతి వర్గానికి తమ ప్రభుత్వంలో స్థానం ఉంటుందన్నారు. గ్రామీణ అభివృద్ధిలో గత ప్రభుత్వం ప్రచారానికే పరిమితం అయ్యిందన్నారు. ప్రతి గ్రామ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ తెస్తామని హామీ ఇచ్చామని.. కార్యచరణ రూపొందిస్తామన్నారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీ రేపటి (శనివారం) వాయిదా పడింది.

# ట్రాఫిక్ ఆపొద్దు..

## సీఎం కాన్వాయ్‌తో ప్రజలకు ఇబ్బంది రానివ్వొద్దు

## పోలీస్ నియామకాలపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..

## వారికి ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు

## సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వినూత్న నిర్ణయాలతో పరిపాలన ప్రారంభించిన సీఎం రేవంత్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. సిటీలో సీఎం కాన్వాయ్ మూవెంట్ వల్ల భారీగా ట్రాఫిక్ రద్దీ పెరిగిపోతోంది. గతంలో కేసీఆర్ ఈ స్థాయిలో పర్యటనలు చేయలేదు. దాదాపుగా పరిపాలన అంతా ప్రగతిభవ నుంచే కొనసాగించారు. సెక్రటేరియట్, సచివాలయం ఇవి కూడా ప్రగతి భవన్ కి దగ్గరగా ఉండడంతో అప్పటి సీఎం కాన్వాయ్ వల్ల పెద్దగా ఇబ్బందులు జరగలేదు. కానీ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ దూకుడుగా పరిపాలన ప్రారంభించారు. ఉదయం ప్రజాభవన్ లో ప్రజా దర్బార్, ఆ వెంటనే సెక్రటేరియట్, అక్కడి నుంచి జూబ్లీహిల్స్ లో ఉన్న ఆయన నివాసానికి.. అప్పుడప్పుడు ఎం సి హెచ్ ఆర్ డి లో సమీక్ష సమావేశాలు ఇలా బిజీ బిజీగా తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో తన కాన్వాయ్ మూమెంట్ వల్ల ప్రజలకు ఇబ్బంది కాకూడదని సంచలన నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ నియామక పక్రియను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోలీస్, వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలపై నేడు డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. 'ఉద్యోగ నియామకాలను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియామకాల ప్రక్రియలో ఉన్న లోటు పాట్లు, వాటిని అధిగమించే అంశాలపై సవివరమైన నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరిగిన ఉద్యోగ నియామకాలపై కూడా నివేదిక ఇవ్వాలని కోరారు. సాధ్యమైనంత త్వరగా పోలీస్ ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు.

# పోచంపల్లి ఇక్కత్ భౌగోళిక గుర్తింపు 10ఏళ్లకు పునరుద్ధరణ

**హైదరాబాద్ :**

పోచంపల్లి ఇక్కత్ చేనేత ఉత్పత్తికి సంబంధించిన భౌగోళిక గుర్తింపును మరో 10 ఏళ్లకు పునరుద్ధరించారు. ఈ మేరకు జీఐ ఏజెంట్ సుభాజిత్ సాహా శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. భారతదేశం భౌగోళిక గుర్తింపు పొందిన మొట్టమొదటి చేనేత ఉత్పత్తి పోచంపల్లి ఇక్కత్ కావడం గర్వకారణం. తొలిసారిగా 2004లో రిజిస్ట్రేషన్ పొందింది. జీఐ చట్టం ప్రకారం భౌగోళిక గుర్తింపు అమలులో ఉండటానికి ప్రతి 10ఏళ్లకు ఒకసారి పునరుద్ధరించుకోవాల్సి ఉంది. అందులో భాగంగా తాజాగా మరోసారి ఇక్కత్ జీఐను పునరుద్ధరించారని జీఐ ఏజెంట్ సుభాజిత్ సాహా తెలిపారు. త్వరలోనే పోచంపల్లి ఇక్కత్ లోగో కూడా పునరుద్ధరణకు వస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇదిలా ఉండగా భౌగోళిక గుర్తింపు కోసం భారత్ నుంచి 15,000 కంటే ఎక్కువ ఉత్పత్తులకు అవకాశం ఉందని, అయితే ప్రస్తుతం 1158 దరఖాస్తులు మాత్రమే జీఐ రిజిస్ట్రీలో నమోదు అయ్యాయని పేర్కొన్నారు. రాబోయే 3 ఏళ్లలో 5000కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశముందని విశ్వాసం వ్యక్తం చేశారు.



# ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగలేదు...

## ఈటల సంచలన వ్యాఖ్యలు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగలేదని బీజేపీ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగే ఉంటే ప్రజలు, ధర్మం, న్యాయం గెలిచేవన్నారు. గతంలో బీజేపీకి 14 వందల పైగా ఓట్లు వస్తే ఇప్పుడు ప్రతీ గ్రామంలో కమలం పార్టీకి పెద్ద ఎత్తున కార్యకర్తలు తయారయ్యారని ఈటల అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు జరిగిన ఎన్నికలు రాష్ట్ర ఎన్నికలని, రేపు జరగబోయే ఎన్నికలు నరేంద్ర మోడీకి సంబంధించిన ఎన్నికలన్నారు. ఈ ఎన్నికల్లో 8 స్థానాలు గెలుచుకొని రెండు పార్టీలకు బీజేపీ ముచ్చెమటలు పుట్టిస్తోందన్నారు. ఏ స్కీములైనా తాను చేస్తున్నామని, తాముమ ఇస్తున్నామని ఏ నాడూ ప్రధాని మోదీ అనలేదని ఈటల పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తుందని మాత్రమే అంటారని పేర్కొన్నారు. కానీ తెలంగాణలో మాత్రం ఏ స్కీములైనా కేసీఆర్ తానిస్తున్నానని అంటారన్నారు. "కేసీఆర్ ఏమైనా ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నాడా.. నీయబ్బ జాగీరా అని మేము ఎన్నోసార్లు ప్రశ్నించాం. మొన్న జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ గెలిస్తేనే ఏ స్కీములైన వస్తాయని, పెన్షన్‌లు, కళ్యాణ లక్ష్మీ ఉంటాయని, రియల్ ఎస్టేట్ ఉండాలంటే కేసీఆర్ ఉండాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు" అని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టీఎస్‌పీఎస్సీ సభ్యులు కారం రవీందర్‌రెడ్డి, లింగారెడ్డి రాజీనామా..!

హైదరాబాద్, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బీ జనార్దన్ రెడ్డి బాటలోనే సభ్యులు కూడా ముందుకెళుతున్నారు. ఇటీవలే జనార్దన్ రెడ్డి రాజీనామా చేయగా.. తర్వాత టీఎస్‌పీఎస్సీ సభ్యుడు ఆర్ సత్యనారాయణ తన రాజీనామాను సమర్పించారు. శుక్రవారం మరో ఇద్దరు సభ్యులు కారం రవీందర్‌రెడ్డి, లింగారెడ్డి రాజీనామా చేశారు. మూడు రోజులుగా గవర్నర్ అపాయింట్‌మెంట్ అడుగుతుండగా, ఎటువంటి స్పందన లేదు. దీంతో సభ్యులిద్దరూ తమ రాజీనామా లేఖలను గవర్నర్ కార్యాలయానికి పంపించారు. టీఎస్‌పీఎస్సీలో చైర్మన్‌తోపాటు మొత్తం ఐదుగురు సభ్యులు ఉండగా ముగ్గురు సభ్యులు రాజీనామా చేయడంతో ప్రస్తుతం సుమిత్ర ఆనంద్ తానోబా, అరుణ కుమారి మాత్రమే సభ్యులుగా ఉన్నారు.



# మృతుని కుటుంబానికి కొలిపాక భాస్కర్ ఆర్థిక సహాయం

**చేర్యాల,డిసెంబర్ 15 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని కొత్త దొమ్మాట గ్రామానికి చెందిన సంపంగి మైసయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందినందున, ఆర్థిక సహాయంగా అదే గ్రామానికి చెందిన సామాజిక సేవకులు కొలిపాక భాస్కర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది.

# గవర్నర్ తీరుతో తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారు



**కొండపాక డిసెంబర్ 15 అక్షిత న్యూస్.**


కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం విని తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.గవర్నర్ ప్రసంగం అంటే బాధ్యతతో ఉండాలి కానీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్టు లాగా ఉంది అని తెలిపారు.గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో సబ్బండవర్ణాల సంక్షేమం కోసం పాటుపడిన కేసీఆర్ పాలనను గవర్నర్ తమిళిసై తప్పు పట్టడం అంటే చిల్లర రాజకీయాల కోసమే అని అర్థమవుతుందన్నారు.కెసిఆర్ పరిపాలనలో తమిళ సై ఇక్కడ లేరా వారి కళ్ళకు ఏం కనపడలేదా అని విమర్శించారు.పక్కాగా రాజకీయాల కోసమే తమిళిసై ఇక్కడ ఆరోపణలు చేస్తున్నారని, తెలంగాణ ప్రజల దృష్టిలో గవర్నర్ ప్రసంగం ఒక నవ్వులాటలాగా అయిందని ప్రజలంతా గవర్నర్ ప్రసంగాన్నీ ఒక జోక్ గా తీసుకుంటున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఇప్పుడు కేసీఆర్ ని గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నుండి ఇప్పటివరకు రైతులకు రైతుబంధు రాలేదని, కెసిఆర్ సంక్షేమ పథకాలను పేర్లు మార్చడం తప్ప రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేరే సాధించేది ఏమీ లేదని పేరు గొప్ప ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ పాలన ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ మల్లమారి రవీందర్, సోషల్ మీడియా అధ్యక్షుడు పాతకోటి లింగం, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, వార్డ్ సభ్యులు సాదుపల్లి కనకసేన గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, ఎస్టీ విభాగం అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ విభాగం మహమ్మద్ ముగ్ధుమ్, బసవరాజు నవీన్ చంద్, ఎండి నయుముద్దీన్, కెమ్మసారం సంతోష్, మెరుగు శివ, శ్రీధర్, భరత్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 సంవత్సరానికి గాను ట్రావెల్ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు ఆర్ వి టూర్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వి రమణ



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి లోని సంస్థ కార్యాలయంలో డొమెస్టిక్ అండ్ ఇంటర్నేషనల్ ట్రావెల్ ఎక్స్ పో కి సంబంధించిన బ్రోచర్లను విడుదల చేశారు. గత 22 సంవత్సరాలుగా స్థిరమైన రేట్ కార్డ్స్ తో సంవత్సరం మొత్తం ఒకే విధమైన రేటును ఫిక్స్ చేస్తూ పర్యాటకులకు ట్రావెల్ ప్యాకేజీ సౌకర్యాన్ని కల్పిస్తున్న ఏకైక సంస్థ ఆర్.వి టూర్ అండ్ ట్రావెల్స్ అని వెల్లడించారు. 2024 సంవత్సరానికి సంబంధించి కస్టమర్లు ముందుగా బుక్ చేసుకుంటే డొమెస్టిక్ ట్రావెల్ ప్యాకేజీ పైన 10 శాతం ఇంటర్నేషనల్ ప్యాకేజీ పైన 5 శాతంతో డిస్కౌంట్ కల్పిస్తున్నామని ఆయన అన్నారు. 2024 డిసెంబర్ 31వ తేదీ వరకు ఏ ప్యాకేజీ లో వెళ్లిన ఈ డిస్కౌంట్ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో రెండు రోజులపాటు ఈ ఎక్స్ పోను ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# జి హెచ్ ఎంసి పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం బాగుంటేనే కాలనీల్లో పరిసరాల శుభ్రత బాగుంటుంది...మొద్దు లచ్చి రెడ్డి





**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

శుక్రవారం బి. యన్ రెడ్డి నగర్ డివిజన్లోని సచివాలయ నగర్ వార్డ్ ఆఫీస్ లో జి హెచ్ ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి వారి ఆరోగ్యాలు కాపాడుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మాస్కులు, శానిటైజర్, సబ్బులు, కోకోనట్ ఆయిల్ మరియు తదితర సామాగ్రితో ఉన్న కిట్టును పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉంచాలని. విధి నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కార్మికులకు కార్పొరేటర్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎంసి ఎస్ ఎస్ అజీమ్ ఉదిన్, పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బి జే వైఎం సెక్రటరీ పవన్ రెడ్డి , యస్ యప? ఎం పురుషోత్తం, బాలకృష్ణ, చంద్రశేఖర్, ప్రకాష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు ప్రాధాన్యత.. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య





**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో దివ్యంగులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద, డి ఆర్ డి ఓ సంపత్ రావు, డి యం అండ్ హెచ్ ఓ వెంకటరమణ,డిసిపి రవీందర్, దివ్యాంగుల కమిటీ మెంబర్ చక్రపాణి నర్సక్క తదితరుల తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ లో అందరితో పాటు కాకుండా దివ్యంగుల కోసం ప్రత్యేకంగా వారి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు.ప్రతి నెల మూడవ శనివారం దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేసి వారి సమస్యల పై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎంజీఎం ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఓ.పి సెంటర్ ఏర్పాటుకు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వం చే వివిధ రకాల ప్రోత్సాహక పథకాల అమలు జరుగుతున్నప్పటికీ పథకాల పై సరియైన అవగాహన లేకపోవడం వలన పథకాలు దివ్యాంగులకు చేరలేక పోతున్నాయని ఇట్టి విషయంపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, అసోసియేషన్ మెంబర్స్ అవగాహన కల్పించుటకు చర్యలు తీసుసుకోవాలనిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు.దివ్యంగుల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా వివిధ పథకాలు, ఎకనామికల్ సపోర్ట్ స్కీమ్ లు ఉన్నాయని, బిజినెస్ పరంగా అవగాహన కలిగిన వారు దరఖాస్తు చేసినట్లు అయితే బిజినెస్ పరంగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. జిల్లాలో ప్రతి నెల 6 కోట్ల 19 లక్షలు వెచ్చించి 15 వేల 424 మంది దివ్యంగుల కు పెన్షన్లు అందిస్తున్నాం అన్నారు.సదరం సర్టిఫికెట్ల మంజూరిలో



బాగంగా యంజియం లో జరిగిన అవకతవకల పై ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ హోదాలలో ఉద్యోగులుగా ఉన్న దివ్యంగుల ఆత్మాభిమానం దెబ్బతినకుండా చూసుకోవలసిన బాధ్యత జిల్లా అధికారులు, తోటి ఉద్యోగస్తులపై ఉందని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదని అసెంబ్లీ ఎలక్షన్లలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో వారిచే విధులు నిర్వహించడం జరిగిందని వారు చాలా నిబద్ధతతో విధులను నిర్వర్తించారని, అందుకు వారిని అభినందించారు. దివ్యాంగుల చట్టం 2016 ను ఖచ్చితంగా అమలు చేయాలని దివ్యాంగుల కమిటీ మెంబర్ చక్రపాణి కోరారు.అనంతరం మల్లిఖాంభ మనో వికాసం కేంద్రం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో గెలుపొందిన 77 మందికి సర్టిఫికెట్స్ తో పాటు మేమొంటో ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత శాఖల అధికారులు,సిబ్బందితో పాటు జిల్లాలోని దివ్యాంగుల కమిటీ మెంబర్లు దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కబ్జాలు లేని ఖమ్మం అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

### -నా విజయం కోసం కార్పొరేటర్లు చేసిన కృషి అభినందనీయం

### -ఖమ్మం కార్పొరేటర్ల సమావేశంలో మంత్రి తుమ్మల

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడంలో ఖమ్మం కార్పొరేటర్లు చేసిన కృషి అభినందనీయమని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.తెలంగాణా సచివాలయంలో వ్యవసాయ మంత్రిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన తుమ్మల తన ఛాంబర్ లో ఖమ్మం కార్పొరేటర్లతో తొలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కబ్జాలు లేని ఖమ్మం నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని చెప్పారు.ఖమ్మం నియోజకవర్గ ప్రజలు రికార్డు స్థాయి మెజార్టీ కట్టబెట్టడం తన బాధ్యత ను మరింతగా పెంచిందని అన్నారు.ఖమ్మంలో కార్పొరేషన్ లో కాంగ్రెస్ కార్పొరేటర్లకు అభివృద్ధి పనుల నిధులు కేటాయింపులో ఇప్పటి వరకు జరిగిన వివక్ష సరి దిద్దడానికి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఖమ్మం ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్లు కాంగ్రెస్ కార్యకర్తలు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి పార్టీకి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ కాంగ్రెస్ జిల్లా నాయకులు నల్లమల వెంకటేశ్వర రావు సాధు రమేష్ రెడ్డి చోటే బాబా తుపాకుల యలగొండ స్వామి విజయ్ కుమార్ కార్పొరేటర్లు కమర్తపు మురళి రావూరి సైదుబాబు లకవత్ సైదులు చావ నారాయణరావు మలీదు జగన్ ముక్తార్ నాగుల్ మీరా దుద్దుకురి వెంకటేశ్వర్లు మందడపు మనోహర్ పాకలపాటి శేషగిరి తో పాటు పట్టణ కాంగ్రెస్ సీనియర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# గట్టుపల్లి లింగారెడ్డికి ఘన నివాళి.. సిపిఐ రాష్ట్ర నాయకులు



**అక్షిత, మునుగోడు ప్రతినిధి:**

సిపిఐ సీనియర్ నాయకులు కవి రచయిత కలవలపల్లి మాజీ సర్పంచ్ గట్టుపల్లి నర్సిరెడ్డి తండ్రి లింగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం తో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే వల్ల వెంకటరెడ్డి, మునుగోడు ప్రాంత కమ్యూనిస్టుపార్టీ నిర్మాత ఉజ్జిని రత్నాకర్ రావు లు నర్సిరెడ్డిని పరామర్శించి లింగారెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా లింగారెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు స్వాతంత్ర ఉద్యమంలో లింగారెడ్డి పాత్ర మరువలేనిగని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి సత్యం కుటుంబ సభ్యులు గట్టుపల్లి రామ అంజన్ రెడ్డి, గట్టుపల్లి భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### -ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### -తెలంగాణ మాదిగ హక్కుల దండోరా



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలని కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు.నిన్న ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ మాదిగా హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో జరుగుతున్నటువంటి ధర్నా కార్యక్రమన్ని జయప్రదం చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ నాయకత్వంలో మాదిగ మాదిగ ఉప కులాలు ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలని (ఏబిసిడి) లా వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ సాధనకై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న మాదిగ జాతి మరియు మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలని ఈ శీతాకాల పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ ఏబిసిడిలుగా వర్గీకరించాలని డిమాండ్ చేశారు.ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వా%శీ% క్షణమే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడే మాదిగల ఓట్ల గుర్తున్నాయా ఓట్లు అయిపోయాక మాదిగల గుర్తుకు ఉండరా...? మాదిగల ను మోసం చేసి కమిటీలతో కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోడి మాదిగ జాతికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 20 న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాను మాదిగ, మాదిగ ఉప కులాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనిపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ అధికార ప్రతినిధి సగుర్తి కోటేశ్వర మాదిగ జిల్లా మహిళా అధ్యక్షురాలు నారా పోగు నాగమణి మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి దుప్పటి ప్రకాష్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు జనక వెంకన్న మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి పిల్లిగుండ్ల ముత్తయ్య మాదిగ యువజన విభాగం నగర కన్వీనర్ ఎల్ వినయ్ కుమార్ మాదిగ హెచ్ వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపిన చిట్టాల సత్తిబాబు..

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ముచ్చటగా మూడోసారి కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు గెలుపొందిన సందర్భంగా శుక్రవారం కె పి హెచ్ బి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ బిజినెస్ సెల్ అధ్యక్షుడు చిట్టాల సత్యబాబు, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా చిట్టాల సత్తిబాబు మాట్లాడుతూ కూకట్ పల్లి అభివృద్ధి ప్రదాత, పేద ప్రజల ఉన్నతి కోసం అనునిత్యం శ్రమించే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి నియోజకవర్గంలో తనకు తిరుగులేదని మరోసారి నిరూపించి మూడోసారి కూడా ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఆయన ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు ఎంతో సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు..



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

# అమెరికా మరింత ఒంటరి !

అమెరికా పాటకు అనుగుణ్యంగా నృత్యం చేసేందుకు నిరాకరిస్తూ అత్యంత సన్నిహిత దేశాలైన కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వ్యతిరేకంగా ఓటేశాయి. పాలస్తీనా సమస్య మీద ఇజ్రాయిల్ ఇప్పటికే ప్రపంచం నుంచి వేరుపడింది. దాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న అమెరికా సైతం చివరికి స్నేహితుల నుంచి కూడా దూరం అవుతుందా అన్నట్లుగా ఉంది. ఆ దేశాలు పూర్తిగా తెగతెంపులు చేసుకుంటాయని అనుకోనవసరం లేదు గానీ అమాయక పౌరుల ప్రాణాలు తీస్తున్న ఇజ్రాయిల్ పట్ల అమెరికాతో కలసి నడిచేందుకు అవి సిగ్గుపడుతున్నాయి.'ఒక వేళనేను మరణించాల్సి వస్తే నా గురించి చెప్పటానికి మీరు జీవించి ఉండాలి' అని చెప్పిన కొద్ది రోజులకే కవి,




ప్రొఫెసర్ రిఫాత్ అలారిర్‌తో సహా ఆరుగురు కుటుంబ సభ్యులు తలదాచుకున్న ఇంటిని ఇజ్రాయిల్ మిలిటరీ కూల్చివేసి హత్య చేసింది.

ఇలాంటి వారెందరో! పిల్లలను కోల్పోయిన తలిదండ్రులు, తల్లో, తండ్రో ఎవరో ఒకరిని కోల్పోయిన పిల్లలు పాతిక వేలమంది ఉన్నారన్న వార్తలు మానవత్వం ఏ కాస్త మిగిలి ఉన్నా కలచివేసేవే. అక్టోబరు ఏడు నుంచి పాలస్తీనియన్లపై అత్యంత పాశవిక మారణకాండకు పాల్పడుతున్న యూదు దురహంకార దాడులను విరమించాలని కోరుతూ ఐరాస సాధారణ అసెంబ్లీ మంగళవారం నాడు ఒక తీర్మాన్నాన్ని ఆమోదించింది. ఇది ఒక హెచ్చరిక తప్ప ఉల్లంఘించిన ఇజ్రాయెల్ మీద చర్య తీసుకొనేందుకు అవకాశం లేదు. యూదు దురహంకారుల మీద రోజు రోజుకూ వ్యతిరేకత, ప్రత్యేకించి విశ్వ విద్యాలయాల్లో పెరగటంతో జో బైడెన్‌కు సెగ తగిలింది. దాంతో స్వరంలో తేడా వచ్చింది.అనుసరిస్తున్న విధానాలు, చేపడుతున్న ప్రజా, ప్రజాస్వామిక వ్యతిరేక చర్యలు, దుర్మార్గానికి ఇస్తున్న మద్దతు వంటి తీరు తెన్నులతో ప్రపంచంలో అమెరికా మరింతగా ఒంటరి అవుతోంది.అమెరికా పాటకు అనుగుణ్యంగా నృత్యం చేసేందుకు నిరాకరిస్తూ అత్యంత సన్నిహిత దేశాలైన కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వ్యతిరేకంగా ఓటేశాయి. పాలస్తీనా సమస్య మీద ఇజ్రాయిల్ ఇప్పటికే ప్రపంచం నుంచి వేరుపడింది.దాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న అమెరికా సైతం చివరికి స్నేహితుల నుంచి కూడా దూరం అవుతుందా అన్నట్లుగా ఉంది. ఆ దేశాలు పూర్తిగా తెగతెంపులు చేసుకుంటాయని అనుకోనవసరం లేదు గానీ అమాయక పౌరుల ప్రాణాలు తీస్తున్న ఇజ్రాయిల్ పట్ల అమెరికాతో కలసి నడిచేందుకు అవి సిగ్గుపడుతున్నాయి. పైన పేర్కొన్న మూడు దేశాలు, బ్రిటన్, అమెరికా కలసి " ఐదు నేత్రాల " పేరుతో గూఢచార సంస్థల సమాచారాన్ని పంచుకుంటున్నాయి. బహుశా దానిలో ఇజ్రాయిల్‌ను సమర్ధించే అంశం ఒక్కటి కూడా దొరికి ఉండదు. అందుకే అన్నింటా తోడుండే బ్రిటన్, జర్మనీ చివరికి అమెరికా సాయం కోసం అర్రులు చాస్తున్న ఉక్రెయిన్ కూడా ఐరాస ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. గాజాలో తక్షణమే దాడులను విరమించాలన్న తీర్మానాన్ని భద్రతామండలిలో గత శుక్రవారం నాడు అమెరికా వీటో చేసిన తరువాత ఐరాస సాధారణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అనుకూలంగా 153, వ్యతిరేకంగా పది, ఓటింగ్‌కు దూరంగా 23 ఉన్నాయి. ఇదే అంశంపై అక్టోబరు 26న జరిగిన ఓటింగ్‌లో 120-14-45 చొప్పున వచ్చాయి. తాజా ఓటింగ్ తీరు దేశాల వైఖరిలో వచ్చిన మార్పుకు నిదర్శనం. నాటి ఓటింగ్‌లో తటస్థంగా ఉన్న మన దేశం ఈ సారి అనుకూలంగా ఓటు వేయాల్సి వచ్చిందంటే అంతర్గతంగా ఇజ్రాయిల్‌ను బల పరచాలని ఎంతగా ఉన్నప్పటికీ వ్యక్తం చేయలేని స్థితి, సభ్య సమాజం వేలెత్తి చూపుతుందన్న భయం అన్నది స్పష్టం.గాజాలో దాదాపు నివాస ప్రాంతాలన్నింటినీ కూల్చివేయట మో, ఉండటానికి పనికిరాకుండా చేయటమో చేశారు. పద్దెమినిది వేలు దాటిన మృతుల్లో సగం మంది పిల్లలే ఉన్నారు. హమాస్ తీవ్రవాదులు దాక్కున్నారంటూ కూల్చివేసిన ఆసుపత్రుల, విద్యా సంస్థల గురించి చెప్పనవసరం లేదు. ఇంత చేసినా బందీలుగా ఉన్న మిగతావారి ఆచూకీ గానీ, హమాస్ సాయుధులు ఎంత మందిని చంపివేసిందీ చెప్పలేని స్థితి ఒకవైపు. మరోవైపు అనేక చోట్ల ఎదురవుతున్న ప్రతిఘటనలో వేలాది మంది ఇజ్రాయెలీ సైనికులు మరణించటమో, కాళ్లు చేతులు పోగొట్టుకోవటమో జరిగిందనే వార్తలు. ఇజ్రాయిల్‌కు మద్దతు ప్రకటిస్తూనే గాజాలో అమాయకుల, పౌరుల ప్రాణాలు పోతున్నాయంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో సమావేశమైన సందర్భంగా జో బైడెన్ మంగళవారం నాడు మొసలి కన్నీరు కార్చాడు. వచ్చే ఏడాది ఎన్నికల్లో తనకు విరాళాలు ఇచ్చే వారితో జరిపిన సమావేశంలో విచక్షణా రహితంగా బాంబుదాడులు చేస్తున్నందున ప్రపంచమంతటా ఇజ్రాయిల్ మద్దతు కోల్పోతున్నదని కూడా అన్నాడు. మానవ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఇంతకాలం చెప్పిన అమెరికా ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం విధిలేక తప్ప మరొకటి కాదు. ప్రధాని నెతన్యాహు మంచివాడే గానీ అక్కడి ప్రభుత్వం ఆ దిశగా కదిలేందుకు ఆటంకంగా ఉందని, భద్రతా మంత్రి బెన్ గువిర్ మరికొందరు రెండు దేశాలు ఏర్పడాలన్న పరిష్కారాన్ని కోరుకోవటం లేదని బైడెన్ చెప్పటం నయవంచన. పార్టీ ఏదైనా నిజానికి అక్కడి పాలకులు, అధికార యంత్రాంగంలోని వారు దుర్మార్గంలో ఎవరూ ఎవరికి తీసిపోరు, అందరూ అందరే. అలాంటి వారిని బలపరుస్తున్న అమెరికా అధికార, ప్రతిపక్ష నేతలూ వారికేమీ తక్కువకాదు.

## భారత వృద్ధి 6.7 శాతంగా ఉండొచ్చు : ఎడిబి




**న్యూఢిల్లీ :**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపి 6.7 శాతం పెరగొచ్చని ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) అంచనా వేసింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో 6.3 శాతంగా అంచనా వేసింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధి చోటు చేసుకోవడంతో ఎడిబి తన అంచనాలను సమీక్షించింది. 2024-25లోనూ 6.7 శాతం వృద్ధి ఉండొచ్చని పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మూలధన వ్యయాలు పెరగడం, ప్రయివేటు వినిమయం పుంజుకోవడం తదితర అంశాలు జిడిపికి మద్దతు చేయవచ్చని ఎడిబి విశ్లేషించింది.

## ఆల్‌టైం కనిష్టానికి రూపాయి

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో భారత రూపాయి విలువ వెలవెల పోతోంది. బుధవారం అమెరికా డాలర్‌తో పోలిస్తే 83.40కు పడపోయింది. ఇంతక్రితం సెషన్‌లో 83.38 వద్ద ముగిసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమీక్షా నేపథ్యంలో రూపాయి విలువ తగ్గిందని ఫారెక్స్ నిపుణులు పేర్కొన్నారు. ఇంతక్రితం నవంబర్ 10న రూపాయి విలువ 83.42 కనిష్ట స్థాయిని తాకింది. డిసెంబర్‌లో మరింత తగ్గే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. రూపాయి విలువ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 1.5 శాతం పతనాన్ని చవి చూసింది. గడిచిన నవంబర్‌లో 0.2 శాతం విలువ తగ్గింది.



# అమ్మకానికి అనిల్ అంబానీ ఆస్తులు ఎన్‌సిఎల్‌టి గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ :**




అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్)కు చెందిన పలు రియల్ ఎస్టేట్ ఆస్తులను విక్రయించేందుకు ముంబై ఎన్‌సిఎల్‌టి ట్రిబ్యునల్ ఆమోదం తెలిపింది. ఆర్‌కామ్ పలు రుణదాతల నుంచి భారీగా అప్పులు తీసుకుని చెల్లించడంలో విఫలం అయ్యింది. దాంతో ఆ సంస్థ దివాళా పిటిషన్ దాఖలు చేయడంతో ఎన్‌సిఎల్‌టి తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్‌కామ్‌కి చెందిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ కంపెనీకి చెందిన కొన్ని అపరిమిత ఆస్తుల విక్రయాన్ని చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ ట్రిబ్యునల్ ఆమోదం కోసం రిజల్యూషన్ ప్లాన్‌ను సమర్పించిన తర్వాత సిఐఆర్‌ఎఫ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 29 ప్రకారం దరఖాస్తుదారు కార్పొరేట్ రుణగ్రహీత ఆస్తులను విక్రయించవచ్చని ఈ ట్రిబ్యునల్ స్పష్టం చేస్తుంది.వాస్తవానికి 2016లో ముఖేష్ అంబానీ రిలయన్స్ జియో ప్రారంభించిన తర్వాత టెలికం రంగంలో తీవ్ర పోటీతత్వం పెరిగి అనిల్ అంబానీ సంస్థ పరిస్థితి చాలా దిగజారింది. ఆర్‌కామ్ భారీ నష్టాల్లోకి జారుకుంది. ఆ తర్వాత తన బ్యాంక్ రుణాలను చెల్లించటంలో విఫలం అయి చివరికి దివాలా ప్రక్రియలోకి వెళ్లిపోయింది. ఆర్‌కామ్ చెన్నరు హెడ్ ఆఫీసు, అంబత్తూర్‌లో సుమారు 3.44 ఎకరాల స్థలం, పూణెలోని 871.1 చదరపు మీటర్ల స్థలం, భూవనేశ్వర్‌లోని బేస్డ్ ఆఫీసు స్పేస్, క్యాంపియన్ ప్రాపర్టీస్ షేర్లలో పెట్టుబడి, రిలయన్స్ రియాల్టీ షేర్లలో పెట్టుబడులను విక్రయానికి ఎన్‌సిఎల్‌టి ఆమోదం తెలిపింది.

# సూచీలకు ఫెడ్ జోష్..

## సెన్సెక్స్ 930 పాయింట్లు ర్యాలీ నూతన గరిష్టాలకు మార్కెట్లు

**ముంబయి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు నూతన గరిష్ట స్థాయిలకు ఎగిశాయి. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను స్థిరంగా కొనసాగించడంతో పాటు భవిష్యత్‌లో రేట్ల తగ్గింపు ఉంటుందని సంకేతాలు ఇవ్వడంతో సెన్సెక్స్, నిఫ్టీలు భారీ లాభాలతో నూతన రికార్డ్‌లకు చేరాయి. ముఖ్యంగా ఐటి, రియల్టీ షేర్ల పరుగులతో బిఎస్ఇ సెన్సెక్స్ 930 పాయింట్లు లేదా 1.34 శాతం ఎగిసి 70,514కు చేరింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 256 పాయింట్లు లేదా 1.26 శాతం రాణించి 21,183 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30లో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, విప్రో, హెచ్‌సిఎల్ టెక్, ఇండుస్ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎంఅండ్ఎం, టిసిఎస్ తదితర సూచీలు అధికంగా 4 శాతం మేర లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 1 శాతం, 0.6 శాతం పెరిగాయి. ఒక్కపూటలోనే మదుపరుల సంపద దాదాపు రూ.4లక్షల కోట్లు పెరిగి.. బిఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.355 లక్షల కోట్లకు చేరింది. ఆసియా మార్కెట్లలో షాంఘై, నిక్కీ మినహా మిగిలిన అన్ని మార్కెట్లు లాభపడ్డాయి. యూరప్ మార్కెట్లు లాభాల్లో సాగాయి. ద్రవ్యోల్బణం కట్టడికి రేట్లు పెంచుతూ వచ్చిన అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజాగా తన కీలక రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. రెండు రోజుల పాటు జరిగిన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ (ఎఫ్ఓఎమ్‌సి) భేటీలో ద్రవ్యోల్బణం ఇంకా 2 శాతం లక్ష్యం కంటే ఎగువనే ఉన్నందున కఠిన వైఖరిని కొనసాగించాలని నిర్దేశించుకుంది. విధాన రేట్లను ప్రస్తుత 5.25-5.50 శాతం శ్రేణిలోనే ఉంచుతున్నట్లు స్పష్టం చేసింది. వరుసగా మూడో సారీ రేట్లను ఇదే స్థాయిలో కొనసాగించింది. కాగా.. 2024లో మూడు విడతల్లో వడ్డీ రేట్లలో కోత ఉండొచ్చన్న సంకేతాలు ఇవ్వడంతో ప్రపంచ మార్కెట్లలో ఉత్సాహం నెలకొంది.



## కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ జట్టు




**న్యూఢిల్లీ :**

చిన్న ఫైనాన్స్ బ్యాంక్‌లలో ఒకటైన ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, దేశంలోని ప్రముఖ స్పెషలైజ్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలలో ఒకటైన కేర్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో కార్పొరేట్ ఏజెన్సీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ ఒప్పందంలో ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కంట్రీ హెడ్ మురళీ వైద్యనాథన్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ హెచ్‌ఆర్ అండ్ రిస్క్ హెడ్ చౌదరి చంద్రకాంత మిశ్రా పాల్గన్నారని తెలిపింది. దీంతో తమ వినియోగదారులకు వినూత్నమైన ఆరోగ్య బీమా పరిష్కారాలను అందించనున్నట్లు పేర్కొంది.

## బిగ్ సి వార్షికోత్సవ వినూత్న ఆఫర్లు

**హైదరాబాద్ :**

ప్రముఖ రిటైల్ మొబైల్ చైన్ బిగ్ సి తన 21 వార్షికోత్సవం సందర్భంగా వినియోగదారులకు వినూత్న ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. ఇది వరకు ఎప్పుడూ కనీవినీ ఎరుగని సంచలన ఆఫర్లను అందిస్తున్నామని బిగ్ సి ఫౌండర్, సిఎండి ఎం బాలు చౌదరి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతీ పండుగను ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆకర్షణీయ డిస్కౌంట్లను అందించడం తమ సంస్థ అనవాయితీ అని వెల్లడించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై రూ.1,10,000 విలువ గల హెల్త్‌కేర్ ప్రయోజనాలను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ ఆఫర్‌లో ఒక ఏడాది పాటు అపరిమిత టెలి ఫోనిక్ డాక్టర్ కన్సల్టేషన్, ప్రమాద బీమా, మందులపై 20 శాతం వరకు రాయితీ, రూ.5,000 వరకు అంబులెన్స్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా రూ.21కే రూ.4,999 విలువ గల ఫైర్‌బోల్ట్ స్మార్ట్‌వాచ్ లేదా రూ.2999 విలువగల రెడ్మీ బడ్స్ ఆఫర్‌ను అందిస్తున్నామన్నారు. ప్రతీ మొబైల్, స్మార్ట్ టివి, ల్యాప్‌టాప్ కొనుగోలుపై ఒక కచ్చితమైన బహుమతి అందిస్తున్నామన్నారు. బ్రాండెడ్ పరికరాలపై 51 శాతం వరకు రాయితీ పొందవచ్చన్నారు.




బిగ్ సి 21 వ వార్షికోత్సవ ఆఫర్లును ఆవిష్కరిస్తున్న బిగ్ సి ఫౌండర్ & CMD శ్రీ యం. బాలు చౌదరి మరియు సంస్థ డైరెక్టర్లు వై. స్వప్న కుమార్, జి. బాలాజి రెడ్డి, ఆర్. గౌతమ్ రెడ్డి.

# బొమ్మరిల్లు తల్లిదండ్రులు కావొద్దు..

పిల్లలు ఏదైనా అడగటం ఆలస్యం.. 'నీకేం కావాలో.. ఎలాంటిది కావాలో.. నాకు అర్థమయ్యిందిలే.. నేను తెస్తాగా..!' అనేస్తుంటారు కొందరు నాన్నలు. 'నీకు ఎలాంటి డ్రెస్ కావాలో నాకు తెలుసులే స్వీటీ.. నీకే ఏది తీసుకోవాలో, ఏంటో తెలియదు.. నేను తీసుకుంటాలే..!' అంటారు ఇంకొందరు అమ్మలు.. ఇదేమీ అమ్మలు.. నాన్నలు తప్పు అని చెప్పటం కాదు. ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలకు అన్నీ సమకూరాలనీ.. వారి భవిష్యత్తు బాగుండాలనీ కోరుకుంటారు. అలాగనీ అన్నీ తమకే తెలుసు.. పిల్లలకేం తెలియదని ఒక నిర్ణయానికి రావడం.. ఆ విధంగా వ్యవహరించడమే తప్పు. పిల్లల ఇష్టాయిష్టాలను అర్థం చేసుకోవడం మంచిదే.. అలాగని వారు అడగ్గానే వాళ్లకు ఏమీ తెలియదనీ, మనకే అన్నీ తెలుసనీ.. ఆ బాధ్యత తమది మాత్రమే అనే ధోరణి సరికాదు. పిల్లలు.. పిల్లలు.. అనీ ఎంత పెద్దవుతున్నా.. విషయాలు తెలుసుకుంటున్నా.. వాటిని అవగాహన చేసుకోవాల్సి పెద్దరికం అవసరం డియర్ ఫాదర్స్ అండ్ మదర్స్.



## చదువులో..

పిల్లలు పదో తరగతి పాసవ్వగానే వాడు ఏం చదవాలో ఎప్పుడో అమ్మానాన్నలే నిర్ణయించేస్తారు. అందుకు తగ్గ ఆర్థిక ప్రాతిపదికన ప్రణాళికలు వేసేస్తారు. ఈ కార్పొరేట్ చదువుల్లో అంతా కొనడమే కదా.. అందుకే పిల్లల ఇష్టాయిష్టాలు తెలుసుకోకుండా వాడిని ఫలానా సబ్జెక్టే చదవాలని నిర్ణయించేస్తారు. పెద్దయ్యాక వాళ్లు ఏమవ్వాలని అనుకుంటున్నారో ఒక్కసారైనా, కూర్చోబెట్టి మాట్లాడం. దాంతో కొన్నిసార్లు వాళ్లకు ఇష్టంలేని సబ్జెక్టు ఎంపిక చేస్తే.. ఆ అభిప్రాయం చెప్పే ప్రయత్నాన్నీ మొగ్గలోనే తుంచేసి, 'నీకేం తెలుసు? జీవితాన్ని కాచి వడపోసినట్లు మాట్లాడుతున్నావ్.. అన్నీ ఆలోచించే ఇది నిర్ణయించాం!' అంటూ వాళ్లని నోరెత్తనీయకుండా చేస్తాం. దీంతో వాళ్లు ఆ చదువు ఇష్టంతో కాకుండా కష్టంతో చదువుతారు. ఫలితం తల్లిదండ్రులు ఊహించినట్లు కాకుండా భిన్నంగా వస్తుంది. అప్పుడు కారణం పిల్లలదే అని వాళ్లపై నెట్టేయకండి. అసలు పాత్రధారులు, సూత్రధారులు తల్లిదండ్రులే

## కాలేజీ ఎంపికలో..

ఏ కాలేజీలో చేరాలో కూడా తల్లిదండ్రులే నిర్ణయించేస్తారు. అలా అనీ వాళ్లనీ తప్పుబట్టలేం. ఆర్థికంగానే కాకుండా, చదువు నాణ్యత గురించి అన్ని రకాలుగా ఎంక్వయిరీలు చేసుకునే ఎంపిక చేస్తారు. పిల్లలకు మంచి ర్యాంకులు రావాలని అక్కడ పోస్టర్లపై తమ పిల్లల ఫొటోలను ఊహిస్తూ కలల లోకంలో విహరిస్తుంటారు. అయితే పిల్లలు కూడా తమ తోటి విద్యార్థుల ద్వారా, అప్పటికే అక్కడ చదువుతున్న విద్యార్థుల నుంచి కొన్ని విషయాలు సేకరిస్తారు. ఆ సమాచారం కూడా ఏమిటో తల్లిదండ్రులు తెలుసుకోవాలి. అలాకాకుండా.. 'గాలి మాటలన్నీ పోగు చేసుకొచ్చి వినిపించకు.. మా చెవుల్లో భయం భయంగా ఆ కాలేజీకే వెళతారు. అక్కడ ఏదైనా జరిగినా తల్లిదండ్రులకు చెప్పడానికి జంకుతారు. చివరకు ఒక్కోసారి అటూ ఇటూ తేల్చుకోలేక బలహీన క్షణాల్లో విపరీత నిర్ణయాలు తీసుకుంటారు. అప్పుడు ఎంత దుఃఖించినా ఉపయోగం ఉండదు.


## డ్రెస్ విషయంలోనూ..

చివరకు పిల్లలు వేసుకునే డ్రెస్, ఇతర గార్మెంట్స్ విషయంలోనూ తల్లిదండ్రులదే పెత్తనం.. 'మీకేం తెలియదు.. వాటి నాణ్యత, ధర అంచనా మీకేం తెలుసు. పిల్లలనీ పనికిరానివి అంటగట్టేస్తారు. తర్వాత ఏడుస్తారు.. అన్నీ పెద్దవాళ్లం మాకు తెలుసు కదా..!' అంటూ వాళ్ల ఇష్టాయిష్టాలను చిదిమేస్తుంటాం. వాళ్ల స్నేహితుల దగ్గర ఒక్కోసారి అభాసుపాలవుతారు. 'ఏరా ఈ రంగేంటి? ఆ డిజైన్ ఏంటి? నీకసలు టేస్ట్ లేదు బ్రో!' 'ఏంటే సుమా! ఇలాంటి ప్యాట్రన్ సెలక్ట్ చేసుకున్నావు.. అసలు నీకు ఏది నప్పుతుందో, లేదో కూడా నీకింకా తెలియకపోతే ఎలానే?!' అంటూ కామెంట్స్ చేస్తుంటే.. ఈ పిల్లలు వాళ్ల ముందు ఇది మా సెలక్షన్ కాదనీ చెప్పలేరు.. అవుననీ చెప్పలేరు.. ఇలా వాళ్ల ముందు మనపిల్లలు షేమ్ కావడం ఎంత వరకు కరెక్టో పేరెంట్స్ ఆలోచించాలి. వాళ్లు నలుగురిలో ఉన్నప్పుడు గమనిస్తుంటారు. తమకు ఎలాంటివి నప్పుతాయో, ఎలాంటి ట్రెండ్స్ వస్తున్నాయో ఫాలో అవుతుంటారు. తల్లిదండ్రులు నాణ్యత, ధర విషయంలో వాళ్లకు కొన్ని సూచనలు చేసి వదిలేయాలి. అంతేతప్ప వాళ్లకేమీ తెలియదనే మాలోకాలు అన్నట్లు తయారుచేయకండి.. ప్లీజ్!

# డావో.. సహజ జీవన మార్గం..

డాక్టర్ కాళ్లకూరి శైలజ కలం నుండి వెలువడిన ఓ అద్భుతమైన, ఆధునిక మానవుడికి అత్యావశ్యకమైన ప్రాకృతిక జీవన స్పృహను జాగృతం చేసే ఒక గొప్ప పుస్తకం ఇది. ఈ పుస్తకాన్ని మూడేళ్ల క్రిందట రచయిత ఆంగ్లంలో చదివిన వెంటనే, ఆ భావ ధారతో తాదాత్మ్యం చెందారు. ఎంత కష్టపడైనా దీన్ని తెలుగులోకి అనువాదం చేయాలన్న సంకల్పం తీసుకున్నారు ఆమె. అందుకుగాను ఆమె మూడు సంవత్సరాలపాటు తన వ్యక్తిగత, వృత్తి గత కార్యకలాపాలను నిభాయించుకున్నారు. సంక్లిష్టమైన ఈ రచనను, సరళమైన తెలుగు భాషలో మూలానికి సంబంధించిన భావధారకు ఏమాత్రం ఔచిత్య భంగం కలగకుండా అనువదించారు. అందుకు రచయిత ఎంతేని ప్రశంశాపాత్రురాలు.

అసలు 'డావో' అంటే సహజ జీవన మార్గం అని అర్థం. ఈ మార్గాన్ని ప్రపంచానికి మొట్టమొదటి సారిగా ఎత్తి చూపించిన వాడు 'లావో జి' అనే చైనా ఫిలాసఫర్. ఆయన దాదాపుగా మరో పేరెన్నికగన్న చైనా ఫిలాసఫర్ కన్ఫ్యూషియస్ కన్నా వయసులో కొంచం పెద్దవాడు అంటారు. అయితే, ఆధునిక కాలపు పరిశోధకులు మాత్రం అటువంటి పేరుగల వ్యక్తి చారిత్రకంగా లేడని, అనాదిగా సమాజంలో, ప్రచారంలో వున్న కొన్ని వివేక సూత్రాలను ఆ పేరు మీద సంకలనం చేసి, ప్రచారంలోకి తెచ్చారని చెబుతున్నారు.మొత్తం మీద ఏడు ఖండికలుగా విభజించబడిన ఈ గ్రంథంలో అత్యధిక భాగం ఒక గురువు తనను ఆశ్రయించి వచ్చిన శిష్యుని సందేహాలకు తగు విధంగా నివృత్తి మార్గాలను వివరించడం వుంటుంది. ఈ పుస్తకాన్ని మిగతా పుస్తకాల మాదిరిగా ఏకబిగిన చదివి, ఆవల పడవేయడానికి సాధ్యం కాదు. ప్రతిరోజూ కొద్ది కొద్దిగా పారాయణ గ్రంథం మాదిరిగా చదువుకుంటూ ఉండాలి. అప్పుడే అందుబాటులో వున్న వనరుల సాయంతో, తేనె పట్టును పిండితే కొద్ది కొద్దిగా తేనె దొరికినట్టుగా దీనిలోని అసలు తత్త్వం అవగాహన కొస్తుంది. అట్లా అవగాహనకు వచ్చినకొద్దీ అన్నీ వుండి ఏమీలేని దానిగా కనిపించే ప్రకృతి మూలల్లోకి మనం తిరిగి చేరుకోవడానికి ఒక మార్గం దొరుకుతుంది.ఇందులో ఓ చోట కళారూపాలకు చూపిన నిజమైన ప్రాకృతిక ఉదాహరణలను చూస్తే పాఠకుల నయనాలు ఆనందంతో విశాలమవుతాయి. అవి నెమలీకలోని రంగుల కలనేత, దర్జీపిట్ట అల్లిన గూడు, ఋతువర్ణాలతో ముస్తాబయ్యే భూమి, సూర్యచంద్రుల కాంతిని మేఘాల నడుమ పొదువుకున్న ఆకాశం. మరోచోట, ఒక పాటను రచించడమంటే ఆ కవి ఎంత సంవేదన చెందాలో ఇలా వివరించబడింది. మనిషి ఒక పాటను సృష్టించడమంటే ఒక వాగు రాళ్ళపై ప్రవహించినంత సులభం కాదు. మొదట తగినంత శిక్షణ తీసుకోవాలి, సాధన చేయాలి. గీత రచనా సంవిధానం, ఛందస్సు సమగ్రంగా నేర్చుకోవాలి. అట్లా పాట అంటే పొంగి పొర్లవలసిన నిజమైన ఊట. మరొక చోట కళను గురించి చెబుతూ.. ఏదైతే కాలానుక్రమంలో పుట్టి, ఆ తరువాత సమసిపోకుండా, శాశ్వతత్వం నుండి ఆరంభమై, అంతే గాంభీర్యంతో నిలిచి ఉంటుందో అదే కళ. ఇందులో ప్రేమను గురించి కూడా గొప్పగానూ, కొంత విభిన్నంగానూ చెప్పబడింది.




అదేమిటంటే..'మహిమాన్వితమైన జీవరసం ఏదైనా ఉంటే అది ప్రేమే! ప్రేమ గాలిలాంటిదైతే, ఆప్యాయత నీటి వంటిది. గాలి లేక ప్రాణం లేదు. కానీ, నీరు లేనిది జీవం సాధ్యం కాదు కదా! నీటికి దాహాన్ని తగ్గించి, ప్రాణాన్ని పోషించే మెరుగైన లక్షణం ఉంటుంది. అలాగే బదులు కోరే ప్రేమకన్నా ఏమీ కోరుకోని ఆప్యాయతతోనే అనుబంధాలు ధృఢంగా ఉంటాయి. ప్రేమ మోహంతో ముడిపడి బంధించే సంకెలలా కాక, సహజసిద్ధమైన గాలి, నీరు, సూర్యకాంతి, వాన, పూగంధంలా విస్తరించినప్పుడే మనిషికి ఆనందాన్నిస్తుంది' అంటూ రచయిత్రి శైలజ తనదైన శైలిలో వ్యాఖ్యానించడం చదువరికి గొప్పగా అన్పిస్తుంది.ప్రేమ అంటే చైతన్యం. చరచరా సృష్టిని, అందులో నిన్నూ స్పష్టంగా చూడగల ఎరుక ప్రేమ. నిర్మలానంద, చిరంతన ప్రేమను మన' ఏలిక' గా మనమంతా గుర్తెరగాలి. సుఖదుఃఖాలు నదిలో నీళ్ళు/జీవితం నదీగర్భం. డావో.. ఒక జీవన విధానం.ముందు మాటలు, తుది పలుకులు విడిచి పెట్టి సుమారు తొంభై పేజీలు మాత్రమే వున్న ఈ చిన్ని పుస్తకం జిజ్ఞాసువులైన పాఠకులందరూ తప్పకుండా చదవాల్సిన ఒక అద్భుతమైన గ్రంథం. ఇందులోని ఒక్కో పదం ఒక్కో జ్ఞాన దొంతర. ఆ దొంతరలోని ప్రత్యక్షర సందేశాన్ని నిశితంగా ఆవాహన చేసుకొని, ప్రతివారూ శాంతి, ప్రేమ, కరుణ, సంయమనంతో హాయిగా జీవించడం ఎలాగో తెలుసుకుంటారని ఆశిస్తున్నాను.

## అంగన్‌వాడీల సమ్మె విచ్ఛిన్నంపై ఆగ్రహం




యంత్రాంగం :

అంగన్‌వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం తీరు మారలేదు. నాల్గో రోజు కూడా సమ్మె విచ్ఛిన్న చర్యలను కొనసాగిస్తుంది. సమస్యలను పరిష్కరించకుండా కుట్రలకు పాల్పడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలకొట్టించి, సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించింది. వారికి సహకారులుగా వలంటీర్లను నియమించింది. కొన్ని చోట్ల సెంటర్ల తాళాలను అధికారులు బద్దలు చేస్తుండగా అంగన్‌వాడీ లబ్ధిదారులు, అంగన్‌వాడీలు అడ్డగించారు. సమస్యలను పరిష్కరించమంటే ఇలా తాళాలు పగులగొట్టడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు.

## 'ఆత్మహత్యకు అనుమతించండి' : మహిళా జడ్జీ లేఖ




న్యూఢిల్లీ :

సాధారణ మహిళలు తమకు న్యాయం చేయాలంటూ కోర్టులను ఆశ్రయిస్తారు. అటువంటిది తన జీవితాన్ని గౌరవ ప్రదంగా ముగించేందుకు అనుమతించండి అని యుపికి చెందిన ఓ జడ్జి లేఖ రాశారంటే పరిస్థితి ఏమిటి.. మహిళలకు ఎక్కడ న్యాయం లభిస్తుంది..సోషల్ మీడియాలో వైరలైన ఆ లేఖపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డివై. చంద్రచూడ్ శుక్రవారం స్పందించారు. చీఫ్ జస్టిస్ ఆదేశాల మేరకు మహిళా జడ్జి చేసిన ఫిర్యాదులపై నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ అతుల్ ఎం. కర్హేకర్ అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు లేఖ రాస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బహిరంగ లేఖను హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి కూడా వెళ్లినట్లు సెక్రటరీ జనరల్ పేర్కొన్నారు."నా జీవితాన్ని గౌరవప్రదంగా ముగించుకోవడానికి నన్ను అనుమతించడండి. నాజీవితాన్నిఅంతం చేసుకోనివ్వండి " అని బందాకు చెందిన ఓ మహిళా న్యాయమూర్తి చీఫ్ జస్టిస్‌ను సూచిస్తూ రాసిన బహిరంగ లేఖ సోషల్‌మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. బారాబంకిలో పనిచేస్తున్న సమయంలో జిల్లా జడ్జి అతని సహచరులులైంగిక వేదింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. నేను చాలా తీవ్రంగా లైంగిక వేధింపులకు గురయ్యాను. నన్ను పురుగుకంటే హీనంగా చూస్తున్నారు. గౌరవప్రదంగా నా జీవితాన్ని అంతం చేసుకునేందుకు అనుమతించండి " అని ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.2023 జులైలో తాను హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేశానని, విచారణకు ఆదేశించారని అయితే ఆ విచారణ ఓ "ప్రహసనం, బూటకం" అని పేర్కొన్నారు. సాక్షులు జిల్లా జడ్జికి సబార్డినేట్‌లని, తమ యజమానికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తారని కమిటీ ఎలా భావించింది. ఇది నా అవగాహనకు కూడా అందడం లేదు " అని పేర్కొన్నారు. న్యాయమైన విచారణ కోసం దర్యాప్తు పూర్తయ్యేంతవరకు అతనిని బదిలీ చేయాలని సుప్రీంకోర్టును కోరానని, అయితే కేవలం ఎనిమిది సెకండ్లలలో తన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిందని తెలిపారు. తనకు జీవించాలనే కోరిక లేదని, గత ఏడాదిన్నరకాలంగా తనను నడిరోడ్డుపై పడేశారని, ప్రాణంలేని, నిర్జీవమైన ఈ శరీరాన్ని ఇకపై మోయడం వల్ల ప్రయోజనం లేదని, తన జీవితానికి ఎలాంటి లక్ష్యం లేదని రెండు పేజీల సుదీర్ఘ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎంఎస్ ధోనీకి అరుదైన గౌరవం .. బీసీసీఐ కీలక నిర్ణయం

భారత జట్టుకు ఎంతో సేవ చేసిన ధోనీ గౌరవార్థం బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంఎస్ ధోనీ 'జెర్సీ నంబర్ 7'కి రిటైర్ ఇవ్వాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఈ జెర్సీ ధరించి భారత క్రికెటర్ ఎవరూ ఇకపై అంతర్జాతీయ క్రికెట్ ఆడరు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ 'జెర్సీ నంబర్ 10'కి బీసీసీఐ గతంలో రిటైర్ ఇచ్చిన విషయం తెలిసిందే. జెర్సీ నంబర్ 10 తర్వాత ఇప్పుడు జెర్సీ నంబర్ 7కు బీసీసీఐ రిటైర్ ఇచ్చింది. భారత క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా.. ఎంఎస్ ధోనీకి ఈ అరుదైన గౌరవం ఇచ్చినట్లు బీసీసీఐ అధికారి తెలిపారు.భారత క్రికెట్ జట్టులో మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీది ప్రత్యేక స్థానం. బ్యాటర్, వికెట్ కీపర్‌గానే కాకుండా.. కెప్టెన్‌గా రాణించి అభిమానుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ సహా 2013 ఛాంపియన్ ట్రోఫీని భారత జట్టుకు ధోనీ అందించారు. మూడు ఐసీసీ ట్రోఫీలు సాధించిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ అరుదైన రికార్డు నెలకొల్పారు. ప్రపంచ అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా కొనసాగిన మహీ.. 2019లో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చారు.



భారత జట్టుకు ఎంతో సేవ చేసిన ధోనీ గౌరవార్థం ఎంఎస్ ధోనీ 'జెర్సీ నంబర్ 7'కి రిటైర్ ఇవ్వాలని బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది.

# ప్రకృతి సోయగాలు.. పర్వతాలు..

ప్రకృతి అందించిన అందాల్లో పర్వతాలు ప్రధానమైనవి.. ప్రపంచ జనాభాలో 15 శాతం మంది ప్రజలు పర్వత ప్రాంతాల్లోనే నివసిస్తున్నారంటే వాటి ప్రాముఖ్యత ఎంతో అర్థం చేసుకోవచ్చు. మొదటి తరం మానవుల నాగరికత, జీవన విధానం.. పర్వతాలు, నదుల ఉనికితోనే బయటపడ్డాయి. నీరు ఉన్నచోటే ప్రాణి మనుగడ సాగిస్తుంది. అంటువంటి జీవనదులు పర్వతాల్లోనే పుట్టాయి. లోతట్టు ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు అందిస్తున్నాయి. కొన్ని తెగలవారు పర్వతాలనే నమ్ముకొని, వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శీతాకాలపు సెలవలను పర్వతాల సందర్శనతో కుటుంబ సమేతంగా ఆస్వాదించవచ్చు. అనేక అరుదైన జాతులకు నిలయంగా ఉన్న పర్వతాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఆయా దేశ పౌరులపై ఉంది. ఈ నెల 11న 'అంతర్జాతీయ పర్వత దినోత్సవం (మౌంటెన్ డే)' సందర్భంగా





ప్రత్యేక కథనం.డిసెంబర్ నెల వచ్చిందంటే చలి పెరుగుతుంది. భూమిపై కన్నా.. ఎత్తయిన పర్వతాలపై ఎక్కువగా మంచు కురుస్తుంది. ఆకాశాన్ని ఎలాగైనా అందుకోవాలన్న వాటి ఎత్తు, చుట్టూ చెట్లు, అక్కడక్కడా వికసించిన అడవి పూల పరిమళాలు.. మధ్య మధ్యలో ప్రవహించే నీటి గలగలలు.. కలుషితంలేని గాలి.. మనసుకు ఎంతో ఆహ్లాదభరితంగా, చూపురులను కనివిందు చేస్తాయి. ఇటువంటి ప్రకృతి అందాలను కృత్రిమంగా సృష్టించలేము. మనిషి సృష్టిస్తున్న కాలుష్యం, విపత్తుల వల్ల పర్వాతాలకు ముప్పు ఏర్పడింది. పర్యవసానంగా వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి. వర్షాలు తగ్గి, వేడిమి పెరుగుతోంది. ఈ ప్రభావం పర్వతాలపై పడుతున్నాయి. అందుకే ఈ పర్వత అందాలను, సంపదను కాపాడుకోవాలి.

## కనీస వసతులు కరువు..

కొన్ని వందల ఏళ్లుగా పర్వతాలు అనేక జీవజాతులకు నిలయంగా వెల్లివిరుస్తున్నాయి. పర్వతాలపై వాతావరణ పరిస్థితులు వ్యవసాయానికి, ఉద్యానవన పంటలకు, పశువుల పెంపకానికి అనువుగా ఉంటాయి. కానీ వాతావరణ మార్పులు, మారుతున్న వ్యవసాయ పద్ధతులు, మైనింగ్ పేరిట జరిగే విధ్వంసాలు, వన్యప్రాణుల అక్రమ రవాణా, అక్కడ నివసించే పక్షుల కోసం సాగించే వేట, వంటివి జీవవైవిధ్యానికి సవాళ్లుగా మారాయి. వన్యప్రాణుల మనుగడను ప్రశ్నిస్తున్నాయి. ఇటువంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి ప్రతి ఏటా డిసెంబర్ 11న మౌంటెన్ డే జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా ప్రపంచదేశాల ప్రభుత్వాలు ఈవెంట్లు, కచేరీలు, ప్రదర్శనలు నిర్వహిస్తారు. పర్వతాలను పరిరక్షించుకోవాలని, పర్వత ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవితాలను మెరుగుపరిచే దిశగా నిర్ణయాలు చేయడం ఆ రోజు ముఖ్య ఉద్దేశ్యం. కానీ ఏళ్లు గడుస్తున్నా పర్వతాలపై నివసిస్తున్న గిరిజనుల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదు. విద్య, వైద్యంలో వెనకబడే ఉన్నారు. కనీస వసతులు సైతం నేటికీ లేకపోవడం దయనీయమైన విషయం. రవాణామార్గం లేకపోవడంతో.. సమయానికి వైద్యం అందక అనేకమంది చనిపోతున్నారు. గర్భిణీ స్త్రీల పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. నొప్పులు వచ్చే సమయంలో ఇద్దరు మనుషులు డోలెలో వేసుకుని మోసుకుంటూ తీసుకెళతారు. అదే ఏ అర్ధరాత్రో అయితే అడవి జంతువులు ఏవైనా దాడి చేసే అవకాశమూ లేకపోలేదు. దానికి తోడు కరెంటు ఉండదు. రాత్రి అయిందంటే ఇళ్లల్లోనే గడపాల్సిన పరిస్థితి. వీధిలైట్ల సౌకర్యం అసలే ఉండదు. మరుగుదొడ్లు కనిపించవు. పిల్లలకు చదువు చెప్పేందుకు స్కూళ్లల్లో ఉపాధ్యాయులు కనిపించరు. అందుకే మామూలు జనంతో పోల్చుకుంటే వారి జీవితాలు ఎదురీతగానే ఉంటాయి. పెరుగుతున్న వాతావరణ వైవిధ్యం, పర్వత వ్యవసాయంలో పెట్టుబడి లేకపోవడం వల్ల పురుషులు తరచుగా ప్రత్యామ్నాయ జీవనోపాధిని వెతుక్కుంటూ ఇతర ప్రాంతాలకు వలసపోతుంటారు. గతంలో పురుషులు మాత్రమే చేసిన అనేక పనులను ఇప్పుడు మహిళలూ చేస్తున్నారు. వీరి పేదరికం వల్ల మహిళల్లో పోషకాహారలోపం అధికంగా ఉంది. దీంతో రక్తహీనతతో వ్యాధుల బారిన పడుతున్నారు. కరోనా సమయంలో ఆకలితో అలమటించిన కుటుంబాలు ఎన్నో. వీరి అభివృద్ధికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోగా, వీరి భూములను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించే పనిలో ఉంది.



## పండ్ల పంటల సాగు..

నీటి వనరులు ఉన్నప్పటికీ, విభిన్న వాతావరణం పర్వతాల్లో కనిపిస్తోంది. కొన్ని సమశీతోష్ణ, ఉప ఉష్ణమండల, ఉష్ణమండల పండ్ల పంటల సాగు ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఉసిరి, ఇతర పండ్ల పంటలైన ఖర్జూరం (ఫీనిక్స్ డాక్టిలిఫెరా) నిమ్మ, నేరేడు, మామిడి, కొబ్బరి, దానిమ్మ వంటి పండ్ల పంటలు విరివిగా పండుతాయి. పీచు, వాల్‌నట్, పామ్ పండ్లు కొన్ని ప్రాంతాల్లో పండుతాయి. ఆకురాల్చే పండ్ల పంటల ఉత్పత్తి అధికంగా ఉంటుంది. ఒమన్‌లోని అల్ జబల్ అల్ అఖ్దర్ (నిజ్వా), వాడిమిస్టల్ (నఖల్) పర్వత ప్రాంతాల్లో దానిమ్మ పండ్లకు దేశంలో చాలా డిమాండ్ ఉంది. పర్వతాలు అనేక ఖనిజాలకు మూలం. జమ్మూకాశ్మీర్ ప్రాంతాల్లో యాపిల్, ఖర్జూరం, దానిమ్మ, ద్రాక్ష వంటి పండ్ల తోటలు, కాఫీ, కోకో, సుగంధ ద్రవ్యాలు పండుతాయి. మరిన్ని ఉత్పత్తుల ఉత్పత్తికి సమృద్ధిగా పర్వత ప్రాంతాలు నిలుస్తున్నాయి.

## ఎత్తయిన శిఖరాలు..

మనదేశంలో ఎత్తయిన శిఖరాల్లో కాంచన్‌జంగా ఒకటి. ఇది మనకు, నేపాల్‌కు సరిహద్దు ప్రాంతంలో ఉంది. 8,586 మీటర్ల ఎత్తులో ప్రపంచంలోనే మూడవ ఎత్తయిన శిఖరం. ఈ శిఖరం మనదేశంలోని సిక్కిం రాష్ట్రంలోని గొప్ప హిమాలయ శ్రేణిలో భాగం. ఈ పర్వతం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్ పట్టణం అందమైన దృశ్యాలకు ప్రసిద్ధి చెందింది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో నందాదేవి శిఖరం రెండవ ఎత్తయిన పర్వతం. గర్వాల్ హిమాలయ ప్రాంతంలో 7,816 మీటర్ల ఎత్తులో ఉంది. ఇది అందమైన వృక్షజాలం, జంతుజాలానికి నిలయంగా ఉంటుంది. దేశానికి రక్షణగా మరికొన్ని శిఖరాలు ఉన్నాయి.

## రక్షణగా హిమాలయాలు..

మన దేశంలో హిమాలయాలు అనేక జీవనదులకు పుట్టినిల్లు. ఎన్నో పుణ్యక్షేత్రాలకు నిలయం. అంతేకాదు విదేశాల నుంచి దేశానికి రక్షణ ఇస్తున్నాయి. పర్వతారోహకులు కూడా ఎక్కువ మక్కువ చూపేది ఇక్కడున్న ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడంపైనే. ఇప్పుడు ఈ ప్రాంతం కాలుష్యంతో నిండిపోవడంతో ఓజోన్ పొర దెబ్బతింటోంది. దీంతో భూమి వేడెక్కి, హిమనీ నదులతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న పర్వతాలలో ఉన్న మంచు కూడా కరిగి, ఆకస్మిక వరదలు వస్తున్నాయి. సుందర్‌లాల్ బహుగుణ వంటి పర్యావరణ ప్రేమికులు హిమాలయ పర్వతాలను రక్షించి, ప్రకృతి అందాలను కాపాడాలని ఎన్నో ఏళ్ల పాటు ఉద్యమాన్ని నడిపారు. కరోనా నేపథ్యంలో పర్యాటక రంగం తీవ్ర సంక్షోభంలో పడి, గత రెండేళ్లుగా సందడి తగ్గింది. ఇక్కడ మరిన్ని వేసవి విడిది కేంద్రాలను ఏర్పాటు చేసి, పర్యాటకులకు తగిన సదుపాయాలు, భద్రత కల్పించాలి. వారి సంఖ్య పెరిగితే విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. ప్రకృతిని ప్రేమించినప్పుడే వాటిని రక్షించగలం. చాలామంది క్లీనింగ్ అండ్ గ్రీనింగ్ పేరుతో పర్వతాలపై ఉన్న ప్లాస్టిక్, చెత్తను తొలగించే కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ దిశగా ప్రపంచ దేశాలు మరింతగా కృషి చేయాలని ఆశిద్దాం. పర్వతాలను పరిరక్షించుకుందాం.

## థ్రిల్‌గా ట్రెక్కింగ్..

పల్లెలను కప్పి వేస్తూ, తుపానులను ఎదుర్కొంటూ, అద్భుతమైన లోయల అందాలను ఆవహిస్తూ, హైకర్లు అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తూ, ఎత్తుగా నిలబడి ఉన్న ప్రకృతి యొక్క అత్యంత అందమైన భూభాగాలలో పర్వతాలు ఒకటి. వీటిని చూసేందుకు ప్రతి ఏటా వేల సంఖ్యలో పర్యాటకులు వస్తారు. ప్రకృతిని ఇష్టపడేవారు పర్వత ప్రాంతాలపై ట్రెక్కింగ్ చేస్తుంటారు. ఇది మనసుకు తెలియని అనుభూతిని కలిగిస్తుంది. ఈ మధ్యకాలంలో చాలామంది పర్వతారోహకులు ఎక్కువగా ట్రెక్కింగ్ ఇష్టపడుతున్నారు. పర్యాటక సంస్థల వారు గ్రూపులుగా ట్రెక్కింగ్‌కి తీసుకుని వెళుతుంటారు. దారి మధ్యలో పచ్చని లోయలు, మెలికలు తిరుగుతున్న గాట్ రోడ్లు, మంచుతో కప్పబడిన శిఖరాలు, అక్కడక్కడ పచ్చని గ్రామాలు, మరెన్నో ప్రకృతి దృశ్యాలు జీవితాంతం గుర్తుండిపోతాయి. చీకటి పడినప్పుడు దారి మధ్యలో గుడారాలు వేసుకుని ఉండొచ్చు. వెంట తెచ్చుకున్న వంట సామాగ్రితో వండుకుని తినొచ్చు కూడా. ఆ అనుభవం మధురంగా.. రెండు, మూడు రోజులు నుంచి వారం రోజులు సాగుతుంది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





## లేలేత అందాలతో మతులు పోగొడుతున్న రాధిక మదన్..



## నా 21 ఏండ్ల కెరీర్‌లో బెస్ట్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్..

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ సలార్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ తేదీ పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నారు మేకర్స్. సలార్ మరో వారంలో సందడి చేయనుండటంతో ప్రభాస్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు తెగ వైరల్ అవుతున్నాయి. కేజీఎఫ్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ..ప్రశాంత్ నీల్ నా 21 ఏండ్ల కెరీర్‌లో ఉత్తమ డైరెక్టర్ అని చెప్పుకొచ్చాడు ప్రభాస్. గత 21 ఏండ్లలో నాకు ఒక్కసారి కూడా ఇలాంటి ఆలోచన రాలేదు. కేవలం నెలలోనే మేమిద్దరం చాలా క్లోజ్ అయ్యాం. ప్రశాంత్‌నీల్‌తో భారీ కమర్షియల్ సినిమా చేస్తున్నానని చెప్పాడు ప్రభాస్.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బాలీవుడ్ నటి దీపికా పదుకొణె

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణె దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు నటికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనార్థం దీపికా అలిపిరి మెట్లమార్గం ద్వారా కాలినడకన గురువారం రాత్రి కొండపైకి చేరుకున్న విషయం తెలిసిందే. రాత్రి తిరుమలలోనే బస చేసి.. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆమె శ్రీవారిని దర్శించుకున్నారు.



## నాగచైతన్య తండేల్‌లో సాయిపల్లవి సోదరిగా కనిపించేది ఈ భామేనట..!

టాలీవుడ్ హీరో అక్కినేని నాగచైతన్య నటిస్తున్న తాజా చిత్రం తండేల్ ప్రాజెక్టుగా వస్తున్న ఈ చిత్రానికి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతూ మాస్ లుక్‌లో కనిపిస్తూ.. ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. తండేల్‌లో కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. లవ్‌స్టోరీ తర్వాత చైతూ, సాయిపల్లవి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ సినిమాలో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయిగా కనిపించనుంది. కాగా ఇందులో మరో కీలక పాత్రలో ఎవరు కనిపించబోతున్నారనే దానిపై ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. మంగళవారం సినిమాలో జమిందార్ భార్యలో మెరిసిన దివ్య పిళ్లై తండేల్‌లో మెరువనుంది. తాజా టాక్ ప్రకారం ఈ భామ సాయిపల్లవి సోదరిగా కనిపించనుంది. ఈ మాజీ హెయిర్‌హోస్టెస్ తండేల్‌లో భాగమవుతున్నందుకు చాలా థ్రిల్ అవుతుండటమే కాదు.. షూటింగ్ ఎప్పుడు షురూ అవుతుందా..? అంటూ ఎక్జయిటింగ్‌గా వెయిట్ చేస్తుందట.




## నాగ్ 'లవ్ యాక్షన్ రొమాన్స్'

సినిమాల విషయంలో కాస్త నిదానించిన అగ్ర హీరో నాగార్జున ఉన్నట్టుండి వేగం పెంచేశారు. ప్రస్తుతం నాగ్ 'నా సామిరంగ' సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా సంక్రాంతికి విడుదల కానుంది. ఆ వెంటనే మరో సినిమాను కూడా లైన్లో పెట్టేశారు నాగ్. తమిళ దర్శకుడు అనిల్ చెప్పిన కథ నచ్చడంతో ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. ఈ సినిమాకు 'లవ్ యాక్షన్ రొమాన్స్' అనే పేరు పరిశీలనలో ఉంది.

# సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాగేశ్వరరావు

**-రాష్ట్రంలో 5 పామాయిల్ పరిశ్రమల స్థాపనపై మంత్రి తుమ్మల తొలి సంతకం**

**-సహకార వ్యవస్థను పూర్తిగా కంప్యూటరీకరణ చేసేందుకు మూడో సంతకం**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



రాష్ట్రంలో పామాయిల్ సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని ఆయిల్ పామ్ సాగు రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.రైతాంగం ఆయిల్ పామ్ సాగువైపు మొగ్గుచూపేందుకు అధికార యంత్రాంగం దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు.శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజే తుమ్మల నాగేశ్వరారవు మూడు కీలక దస్త్రాలపై సంతకాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొత్తం 5 ఆయిల్ పామ్ పరిశ్రమలు నెలకొల్పే దస్త్రంపై మంత్రి తొలి సంతకం చేశారు. రూ.1050 కోట్లతో 5 పామాయిల్ పరిశ్రమలు స్థాపించే ఫైలుపై మంత్రి తొలి సంతకం చేశారు. రాష్ట్రంలోని 110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేలా రూ.4.07 కోట్లతో సాంకేతిక పరిజ్ఞానంతో రైతు వేదికల్ని తీర్చిదిద్దేందుకు రెండో సంతకం చేశారు.ఈ రైతు వేదికల్లో రైతులకు పంటల సాగులో అత్యాధునిక సాగుపద్దతులపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు తరచూ అవగాహన సదస్సులు నిర్వహించేందుకు వీలుగా రైతు వేదికల్ని తీర్చి దిద్దుతామన్నారు.సహకార వ్యవస్థలో పారదర్శకమైన పాలన అందించేందుకు గానూ వివిధ విభాగాలను పూర్తిగా కంప్యూటరీకరణ చేసేందుకు అవసరమైన చర్యల కోసం మంత్రి మూడో దస్త్రంపై సంతకం చేశారు. రాష్ట్రంలోని సహకార కమిషనర్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీలతోపాటు జిల్లా సహకార కార్యాలయాల్లో అన్ని రకాల కార్యకలాపాలను కంప్యూటరీకరించాలని అధికారులకు మంత్రి సూచించారు.ఈ సందర్భంగా గద్వాల కు చెందిన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జగన్నాథ్ కుమారుడు ఆశిష్ కుమార్ కు కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అధికారులతో తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రం లో వచ్చే ఐదేళ్ల లో ఏడాదికి ఒకటి చొప్పున పామాయిల్ పరిశ్రమలను ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నెల కొల్పుతామన్నారు.పామాయిల్ సాగు విస్తరణకు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లుల స్థాపన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.తెలంగాణలో ఆయిల్ పామ్ సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి తుమ్మల అన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంట సాగుకు అనుకూలంగా ఉన్నాయన్నారు. పామాయిల్ సాగు రైతు మూలధన పెట్టుబడి పెంచుతుందన్నారు. ఉపాధి కల్పన పెంచడంతోపాటు దిగుమతులపై ఆధారడటాన్ని తగ్గిస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోకుండా తెగుళ్ల దాడుల ప్రమాదాలను తగ్గించడం వంటివి పామాయిల్ సాగులోనే సాధ్యమవుతుందన్నారు. సుమారు 25 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వరకు దిగుబడినిచ్చే దీర్ఘకాలిక పంటగా రైతుకు స్థిరమైన ఆదాయం ఇస్తుందన్నారు.ముడి పామాయిల్ శుద్ధిచేసిన నూనెల ఉత్పత్తి రాష్ట్రానికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పన్ను ప్రయోజనాలు అందిస్తుందని పేర్కొన్నారు.పామాయిల్ ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుతో రైతులకు ఎల్లవేళలా మార్కెట్ అందుబాటులోకి వస్తుందని తద్వారా..రైతుకు దక్కాల్సిన సొమ్ము చెల్లింపులు త్వరితగతిన పూర్తవుతాయన్నారు.సంప్రదాయ పంటలతో పోలిస్తే పామాయిల్ సాగుతో రైతులు ఎకరాకు రూ. లక్ష వరకు ఆదాయం సమకూరుస్తుందన్నారు.ఇంకా అంతరపంటలతో అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. పరిశ్రమల స్థాపనతో ప్రతీ జిల్లాలో ప్రత్యక్ష పరోక్షఉపాధి సృష్టించవచ్చన్నారు. టీఎస్ ఆయిల్ ఫెడ్ 2023-24 నుంచి ఏటా 40 వేల ఎకరాల విస్తీర్ణం పెంచేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.పామాయిల్ సాగు రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని..రైతాంగం ఆయిల్ పామ్ సాగువైపు మొగ్గుచూపేందుకు అధికార యంత్రాంగం దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్స్ ల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలి

**కమ్యూనిటీ ఏరియా హాస్పిటల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి,**

**జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య,**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు, ప్రజలకు అందుతున్న ప్రజా వైద్యంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్, జఫర్ గడ్, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, బచ్చన్నపేట ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పక్కాగా నార్మల్ డెలివరీలు ప్రోత్సహించాలని అందుకు వైద్య సిబ్బంది గ్రామ, వార్డు స్థాయిలలో పక్క ప్రణాళికతో పని చేయాలని సూచించారు,జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో షెడ్యూల్ ప్రకారము వైద్య తరగతులు నిర్వహించి కళాశాలలో కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు, ప్రభుత్వ వైద్య శాలలో ఆత్యాధునిక వైద్య సౌకర్యాలు కల్పించినందున ప్రజలకు వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు తీసుకొనుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు,గ్రామాల్లో పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పనిచేయాలని సూచించారు,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతర వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆయన ఆదేశించారు,ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు, కమ్యూనిటీ ఏరియా హాస్పిటల్ డాక్టర్, పి.సుగుణాకర్ రాజు, డాక్టర్ అనురాధ, డిప్యూటీ డిఎంహెచ్వోలు, డాక్టర్ రవీందర్, డాక్టర్ అశోక్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ సుధీర్, డాక్టర్ మల్లికార్జున్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కరుణాకర్ రాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్ పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

**-జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**



**చేర్యాల,డిసెంబర్ 15 అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్న ప్రజల తరఫున పోరాడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే నని,సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముధాల మల్లారెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక చేర్యాల సీపీఎం కార్యాలయం లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అధ్యక్షతన జరిగిన సీపీఎం విస్తృత స్థాయి సమావేశంలో మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో అధికారంలో బిఆర్ఎస్ ప్రభుత్వం,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా ప్రజా సమస్యలపై పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రజల తరఫున పోరాడేది, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసేది కేవలం కమ్యూనిస్టులే అని వారు అన్నారు. ఇటీవల కాలంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలను అనేక రకాల ప్రలోభాలకు గురిచేసి ప్రభుత్వ పథకాల అమలు విషయంలో శ్రద్ధ పెట్టకుండా, ఎన్నికల మేనిఫెస్టోలో అమలు కానీ వాగ్దానాలు ఇచ్చి మోసం చేసి అధికారం నుండి గద్దె దిగిన బి ఆర్ఎస్ చరిత్రను ప్రజలు గమనించారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను పగడ్బందీగా అమలు చేయాలని లేని పక్షంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తే మళ్లీ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు ప్రాథమిక ఇబ్బందులు పడ్డారని, ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా వ్యాప్త సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధి చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, బండకింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, అత్తిని శారద, నాయకులు దేవేందర్ రెడ్డి, తేలు ఇస్తారి, పోలోజు శ్రీహరి, మల్లేశం, ముస్త్యాల ప్రభాకర్, ఇపకాయల శోభ, ఎల్లయ్య,దర్శనం రమేష్, రేపాక కుమార్, రాళ్లబండి భాస్కర్, శ్రీకాంత్, బోయిని మల్లేష్,మల్కనీ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం - జడ్పీటిసి ఏవి రెడ్డి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండలంలోని నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన ఆక నరసింహ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న నాంపల్లి జడ్పీటిసి ఏవి రెడ్డి వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గప్పర్ చేతుల మీదుగా వారి కుటుంబానికి 10.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ గఫర్ వారితోపాటు మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి రామస్వామి గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ రాములు సైదుసీన్ పర్వతాలు రాజు పెద్దిరాజు క్షత్రియ హసేన్ శివ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు యువకులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్. ప్రభుత్వంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా...

**-కాంగ్రెస్ ప్రభుత్వంలోనై.నా కబ్జాలకు అడ్డుకట్ట వేయాలి...**

**-ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన కబ్జాదారుల.ను కఠినంగా శిక్షించాలి....**

**-ప్రజాదర్బార్ లో సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేత...**

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**





సీఎం క్యాంప్ ఆఫీస్ లో ప్రజాదర్బారు.కు కుత్బుల్లాపూర్ మండల సిపిఐ. నాయకులు పాల్గొని గత ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ మండలం లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని బిఆర్ఎస్ నాయకులు కబ్జాచేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా కొనసాగుతున్నాయని కావున కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి బుకబ్జాదారుల పై చర్యలు తీసుకొని,ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని తమ ప్రభుత్వం కబ్జాదారులపై కఠినంగా వ్యవహరిస్తోందనే సంకేతాలు పంపాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో 2022 అక్టోబర్ నెలలో సర్వే నెంబర్ 329 లో పేద ప్రజలు గుడిసె వేసుకుందాం అంటే ఒకేసారి 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ బలగాలతో కాపలా కాసి నాయకులను అరెస్టు చేసిన అధికారులు అదే భూమిలో కబ్జాదారులు ఇండ్లు కడితే మాత్రం ఏమి అనలేదని,ఇదే విషయం పై అధికారులను ప్రశ్నిస్తే సమాధానం లేదన్నారు. కావున ఎన్నికల ప్రచారంలో భూకబ్జాలను అరికడ్తమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకొని పేద ప్రజల ప్రభుత్వం అని చాటుకోవలని అన్నారు.అధికారులకు ఇచ్చిన వినత పత్రంలో గాజులరామరం సర్వే నెంబర్ 329,342,326,307,12, ఎస్ ఎఫ్ సి భూములు, జగతగిరిగుట్ట డివిజన్ 348/1 దేవాదాయ భూమి,భూదేవి హిల్స్,పరికిచేరువు కబ్జా,మహాదేవ పురంలో గుట్ట పై వెలుస్తున్న ఇండ్లు,సురారం డివిజన్ విశ్వకర్మ కాలనీ,సురారం కట్టమైసమ్మ చెరువు కబ్జా,ఇతర అంశాలను కూడా పొందుపర్చి తక్షణమే పై సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,మండల సహాయ కార్యదర్శి రాము,కూకట్పల్లి మండల కార్యదర్శి కృష్ణ,నాయకులు సహదేవ్ రెడ్డి, ఇమామ్,సుంకిరెడ్డి, అక్రం తదితరులు పాల్గొన్నారు...

## రైతుల కళ్ళల్లో సంతోషం చూడడమే రేవంత్ ధ్యేయం...డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:**

రైతుల కళ్ళల్లో సంతోషమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఇప్పటినుండి రైతుల రాజ్యమేనని దొరల పాలన పోయిందని జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ రామకృష్ణ అన్నారు. రామకృష్ణ తన స్వగ్రామమైన ఆత్మకూరుని సందర్శించారు పొలం పనులు చేసుకుంటున్న రైతులను కలిసి వారితో మాట్లాడారు ఇకనుంచి రైతులు ఎవరూ కూడా పస్తులు ఉండే రోజులు రావని ఎవరూ అధైర్య పడద్దని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తొందరలోనే రైతు రుణమాఫీ చేస్తారని అందరూ కూడా ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ క్రమంలో రామకృష్ణ రైతులతోపాటు తాను కూడా వ్యవసాయ పనులలో సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు కిరణ్ మరియు హనుమకొండ జిల్లా నాయకులు మధు అలాగే అడ్వకేట్ రమేష్ చైతన్ పాల్గొన్నారు.





## కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుపై ప్రజలకు అపోహలొద్దు

**ఇప్పటికే రెండు అమలు**

**100రోజుల్లో అన్నింటిని తప్పనిసరిగా అమలు**

**యన్ ఎస్ యూఐ జిల్లా కన్వీనర్ తాళ్ళ కరుణాకర్ ముదిరాజ్**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

శాసన సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రూపోందించిన ఎన్నికల మెనిపేస్టో అమలుపై ప్రజలు ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దని 100రోజుల్లో తప్పనిసరిగా అమలు చేస్తుందని యన్ ఎస్ యూఐ జిల్లా కన్వీనర్ తాళ్ళ కరుణాకర్ ముదిరాజ్ పెర్కోన్నారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆరు గ్యారంటిలతో పాటు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, అంబేద్కర్ అభయ హస్తం పేరుతో అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 12 లక్ష లరుపాయల సహాయం, 18 సంవత్సరాలు నిండిన చదువుకునే ప్రతి యువతికి ఎలక్రిసిటి స్కూటర్, వంటి ప్రతి పథకాన్ని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండ నేరవేరుస్తారని వారు పెర్కోన్నారు.తెలంగాణను ఇచ్చిన మన తల్లి సోనియమ్మ పుట్టిన రోజు సందర్భంగా ఇచ్చిన హామీల్లో రెండింటిని అనగా మహిళలకు ప్రభుత్వ బసుల్లో ఉచిత ప్రయాణంతో పాటు,10లక్ష లరుపాయల విలువ చేసే ఆరోగ్యశ్రీ భీమా పథకాన్ని ప్రారంబించిందని గుర్తు చేసారు. కోందరు బి ఆర్ యెస్ మరియు బిజెపి నాయకులు కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి సంవత్సర కాలం అయినంత పీల్ అవుతున్నారని ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని ప్రశ్నిస్తుంటే ప్రజలు నవ్వుకుంటు న్నారని వారు ఎద్దెవా చేసారు. దేశంలో కానీ, రాష్ట్రంలోకాని పేదబడుగుబలహీనవర్గాల అభ్యునతే కాంగ్రేస్ పార్టీ ద్యేయమని, వాటిని నెర వేర్చడానికి



కాంగ్రేస్ ఆదినా యకత్వం ఎప్పుడు కూడ మందుంటుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతికుటుంబానికి అమలు చేస్తుందని, అధికారం చేపట్టిన 100రోజులు పూర్తి అవగానే అన్ని హామీలను అమలు చేస్తుందని పెర్కోన్నారు. పదెళ్ల బి ఆర్ యెస్ పాలన లో మొత్తం తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మార్చి, తెలంగాణలో ఉన్న ప్రతిబిడ్డపై లక్షరుపాయలకుపైగా అప్పును చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
శనివారం, 16 డిసెంబర్ 2023 పేజీలు : 8



### విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి



వార్త 8లో

# ప్రమాణ స్వీకారం చేసిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బత్తుల లక్ష్మారెడ్డిబిఎల్ఆర్ శుక్రవారం హైదరాబాద్ లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఛాంబర్ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన ఎమ్మెల్యేలంతా /ఇప్పటికే ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ బిఎల్ఆర్ మాతృమూర్తి చనిపోవడం, ఆయాకార్యక్రమాలు ఉండటం, అనంతరం వైరల్ ఫీవర్ బారిన పడటంతో బిఎల్ఆర్ ప్రమాణస్వీకారం చేయలేక పోయారు. కార్యక్రమంలో ఐటీ పరిశ్రమల్లో, శాసనసభ వ్యవహారాల మంత్రి కే శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల ముందు ప్రమాణం చేసి ...మిగతా 2లో



### ఓటర్లకు అనుకూలంగా కొత్తగా 3 పోలింగ్ కేంద్రాలు

వార్త 8లో



### ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు...

వార్త 8లో

## కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**


సైబరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన కమిషనర్.పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెట్రోలింగ్ వాహనాల పనితీరు ఇతర విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన సిపి అవినాష్ మహంతి...



## 27 లోగా ఖర్చుల వివరాలు అందించాలి



వార్త 5లో



### ఆధునిక సాగు వైపు అన్నదాతలు!...

వార్త 7లో



### మంత్రులను కలిసిన బాహాదూర్ పల్లి కాంగ్రెస్ నాయకులు...

వార్త 8లో

# కలప కనుమరుగు

## పరిహాస్యంలో పర్యావరణం

## విచ్చలవిడిగా వెలిసిన బొగ్గుల బట్టీలు

## బొగ్గుపాలవుతున్న పచ్చదనం

## మామ్ముళ్ళ మత్తులో కానరాని అటవీశాఖ అధికారులు



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అడవుల శాతాన్ని పెంచాలానే సంకల్పంతోప్రభుత్వం తెలం గాణ హరితహరం కార్య క్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాల్సిన కొందరు అధికారుల కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారి కలగానే మిగిలిపోతుంది. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం లక్ష్యం నీరుగారిపోతుంది. ప్రస్తుత మా ర్కెట్ లో నల్లాబంగారం బావించే బోగ్గుకు అధిక డిమాండ్ ఉంది.కొంతమంది దళారులు విలువైన జాతి సంపదను కొల్లగొట్టి పచ్చని చెట్ల ప్రాణం తీసి అగ్గిలో వేసి పర్యావరణాన్ని బొగ్గుపాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వేములపల్లి మాడ్గులపల్లి మండలాల పరిధిలోని పలు గ్రామాలలో దళారులు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడిచి నిబంధనకు విరుద్ధంగా బొగ్గ బట్టిలను నిర్వహిస్తున్నారు. బొగ్గ బట్టిలను నిర్వహించడానికి ముం దస్తుగా రెవెన్యూ , పంచాయతీరాజ్, అటవీశాఖల అనుమతులను పొంది పర్యావరణకు ఎలాంటి హానికలగని విధంగానిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అలా కాకుండా రెవెన్యూ అటవీ రెవిన్యూ పంచా యితీ రాజ్ శాఖల అధికారులు బొగ్గుల బట్టీల వ్యాపా రుల నుంచి ముడుపులు మామూళ్ల మత్తులో కళ్ళు ముసుకుని చూసి చూడనట్లు వ్యవహరి స్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో కొందరు చోటా మోటా నాయకుల అండదడలతో అధికారుల సహాయంతో అక్రమ ఇటుకబట్టీలు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ బొగ్గుబట్టిల నుంచి వెలువడే వాయు కాలుష్యము వల్ల వచ్చే దట్టమైన పొగతో ప్రజలు అనారోగ్యం భారిన పడటంతో పాటు వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది. అయినప్పటికీ అధికారులు బొగ్గు బట్టిల నిర్వాహకుల నుంచి మామూళ్లు తీసుకోవడంతోనే ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారన్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. గ్రామాల్లో అక్రమంగా నడుపుతున్న బొగ్గుబట్టీలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోలేకపోవడంతో సకాలంలో వర్షాలు కురవడంలేదని పర్యావరణానికి తీరని హాని కలుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇకనైనాసంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా బొగ్గుబట్టీలు నిర్వహించి పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేసి తెలంగాణ హరిత విప్లవానికి నాంది పలకాలని అర్టిఐ, పర్యా వరణ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, నారబత్తుల అనంతాచారి తోపాటు పలువురు కోరుతున్నారు.

## తప్పుడు నివేదిక ఇచ్చిన డిఎల్ పిఓపై చర్య తీసుకోవాలి

### ఆర్టిఐ పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నారబత్తుల అనంతాచారి



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగ%శీ%పై గ్రామ పంచాయతీ సర్పంచ్ కి సానుకూలంగా వ్యవహరించి తప్పుడు నివేదిక ఇచ్చిన డి ఎల్ పి ఓ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు ఆర్టిఐ పర్యవేక్షణ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు నార బత్తుల అనంతాచారి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతంలో శెట్టిపాలెం గ్రామపంచాయతీ లో నిధుల దుర్వినియోగం జరిగిందని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో జులై నెలలో డిఎల్ పి ఓ శెట్టిపాలెం గ్రామపంచాయితీలో నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టి స్థానిక సర్పంచ్ ఎలాంటి నిధులదుర్వినియోగం చేయలేదని సర్పంచికి సానుకూలంగా నివేదిక ఇవ్వడంజరిగిందన్నారు.గ్రామ పంచాయితీలో నిధుల దుర్వినియోగం జరిగినప్పటికీ తప్పుడు నివేదిక ఇచ్చిన డి ఎల్ పిఓ పై చట్టరీత్యా చర్యలు తీసుకోని,ప్రజా ధనాన్ని కాపాడాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చెయాడం జరిగిందని ఆయన అన్నారు.



## ప్రమాణ స్వీకారం చేసిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్



(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టారు.బిఎల్ఆర్ ను స్పీకర్, మంత్రులు అభినందించారు.ప్రమాణ స్వీకారం చేసేందుకు హైదరాబాద్ వెళ్లిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుటుంబ సభ్యులు సతీమణి బత్తుల మాధవి, కుమారులు సాయి ప్రసన్న కుమార్ రెడ్డి, సాయి ఈశ్వర్ కుమార్ రెడ్డిలు నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, నాయకులు సజ్జల రవీంద్రారెడ్డి, చలపతిరావు, ఎంపీటీసీ ఇజ్రాయిల్, గుండు నరేందర్, కుమార్ ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం : గ్రామీణ డాక్ సేవక్స్

**అక్షిత న్యూస్ రాయపర్తి**

గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) ఉద్యోగుల సమస్యలను పరిష్క రించాలని నేషనల్ యూనియన్ జీడీఎస్ ప్రెసిడెంట్ అభిద్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీసు ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని నాలుగవ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే జీడీఎస్ల సమస్యల పై దృష్టి సారించి తగు న్యాయంచేయాలన్నారు. సమాన పనికి సమానం వేతనం కల్పించాలని. 8 గంటల పాటు పని కల్పించి పింఛన్తో సహా అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలన్నారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, ఆరోగ్య బీమా రూ. 5 లక్షలు, పెయిడ్ సెలవులు 180 రోజుల వరకు దాచుకుని నగదుగా సమకూర్చే సౌకర్యంకల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య చందర్ బండి యాకయ్య సంధ్య అజయ్ మహేష్ మోహన్ యాకూబ్ దీపిక మరియు వివిధ గ్రామాల పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



# నీటి ఎద్దడి నివారణకు చర్యలు





## మేడారం జాతరకు భారీ ఏర్పాట్లు

### హైదరాబాద్‌లో మిషన్ భగీరథ శాఖ కార్యకలాపాలపై పి ఆర్,ఆర్ డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క సమీక్ష

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మిషన్ భగీరథ శాఖలోని చీఫ్ ఇంజనీర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్లతో వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని మంత్రి అదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ నిశితంగా పర్యవేక్షించాలని, రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామానికి రోజువారీ నీటి సరఫరా జరిగేలా చూడాలని మంత్రి శాఖల ఇంజనీర్లను కొరారు. అనంతరం జరిగే మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. త్వరలో మేడారం జాతరపై లైన్ డిపార్ట్ మెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. రిజర్వాయర్లు, నదుల తదితర తాగునీటి వనరుల స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. రిజర్వాయర్లలో నీటి మట్టాలు తగ్గినప్పుడల్లా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇరిగేషన్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. భగీరథ ప్రాముఖ్యతపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో అవగాహన ప్రచారానికి ఏర్పాట్లు చేయాలని సీఈలు, ఎస్ఈలకు సూచించారు. 3 గంటలపాటు సమగ్రంగా సమీక్ష జరిగింది. మిషన్ భగీరథ శాఖ కార్యకలాపాల గురించి పూర్తిస్థాయిలో ముఖ్య కార్యదర్శి స్మిత సభర్వాల్ మంత్రికి వివరించారు. సమీక్షా సమావేశంలో మిషన్ భగీరథ కార్యదర్శి స్మిత సబర్వాల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డితోపాటు అన్ని మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# గ్రామీణ డాక్ సేవక్(జీడీఎస్)ల సమస్యలు పరిష్కరించాలి.



**అక్షిత న్యూస్ పర్వతగిరి**

గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నేషనల్ యూనియన్ జీడీఎస్ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బంది శుక్రవారం నాడు మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీసు ఎదుట నిర్వహించిన నిరవధిక సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం వెంటనే జీడీఎస్ల సమస్యల పై దృష్టి సారించి తగు న్యాయంచేయాలన్నారు. సమాన పనికి సమానం వేతనం కల్పించాలని. 8 గంటల పాటు పని కల్పించి పింఛన్తో సహా అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలన్నారు. ఆరోగ్య బీమా రూ. 5 లక్షలు లాంటి పలు డిమాండ్లను వెంటనే నెరవేర్చి పోస్టల్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్కం కిరణ్ నరేష్ జీవన్ వెంకటేశ్వర్లు భగీరథ రెడ్డి పరశురాములు అక్రమ్ ఫకీర్ వివిధ గ్రామాల పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. వీరికి పోస్టుమాస్టర్ మురళీకృష్ణ సంఘీభావం తెలిపారు.

# జాబిల్లి హోమ్స్ లో లక్ష్మీనరసింహ సుదర్శన యజ్ఞ హోమం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల కేంద్రంలో ఎంపిడివో కార్యలయం సమీపంలో జయ విలాసిని డెవలపర్స్ మరియు ఆధార్ బిల్డర్స్ అండ్ కన్ స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ద ఖమ్మం హెరిటేజ్ వెంచర్, జాబిల్లి హోమ్స్ నందు నిన్న లక్ష్మీనరసింహ సుదర్శన హోమము 100 నూతన భవన ప్రారంభోత్సవము వేడుక ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి స్వహస్తములతో నిర్వహించారు. 100 గృహముల శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జయ విలాసిని డెవలపర్స్ సిఎండీ కుంచెపు రాంబాబు ఆధార్ బిల్డర్స్ కన్స్ట్రక్షన్స్ అధినేత జానీ సైదులు ఆధ్వర్యంలో యాగం మరియు గృహ నిర్మాణాలకు శంఖుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు షఫీ తదితురులు హాజరైనారు.





# తబ్లిగీ జమాత్‌కు నిధుల విడుదలపై హర్షం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

జనవరి 6, 7, 8న వికారాబాద్ జిల్లాలోని పరిగిలో జరిగే రాష్ట్ర తబ్లిగ్ జమాత్ కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయటం పట్ల అల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముఫ్తి ఉమర్ ఖాస్మి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జమాత్ నడుపుకునేందుకు మూడు రోజులపాటు జరిగే కార్యక్రమానికి సౌకర్యాలు కల్పన కోసం రెండు కోట్ల 45 లక్షల 93 వేల 847 రూపాయలు విడుదల చేయడమన్నారు. ముస్లిం సమాజ సమావేశం కోసం నిధులు విడుదల చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లౌకికవాదానికి నిదర్శనమన్నారు. గతంలో నిధులు విడుదల చేసిన సంఘటన లేదని జాతీయతతో సంబంధం లేకుండా ప్రజలకు సహాయ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో హాఫీజ్ రఫీక్ ఖాన్, హాఫిజ్ ఇంతియాజ్ ఖాన్, ఇమ్రాన్, ఫజల్, నాయబ్, నజీర్, యునస్, అకీబ్ లున్నారు.

# మాజీ డీఎస్పీ నళినికి అదే ఉద్యోగం ఎందుకు ఇవ్వొద్దు?

## సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగానికి రాజీనామా చేసిన డీఎస్పీ నళినికి పోలీస్ శాఖలో అదే ఉద్యోగాన్ని ఇవ్వడానికి ఇబ్బంది ఏమిటని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అడిగారు. నళినికి ఉద్యోగం చేయాలని ఆసక్తి వుంటే వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని సీ.ఎస్, డీజీపీ లను ఆదేశించారు. పోలీస్ శాఖలో మార్గదర్శకాలకు సంబంధించి అవరోధాలేమైనా వుంటే అదే హోదాలో ఇతర శాఖలో ఉద్యోగాన్ని ఇవ్వాలని సూచించారు. సచివాలయంలో శుక్రవారం పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు, పోలీస్ శాఖలో నియామకాల మీద సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యోగాలకు రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినా చాలా మంది తిరిగి ఉద్యోగాల్లో చేరిన విషయాన్ని సిఎం గుర్తు చేశారు. ఇదే నియమం పవిత్రమైన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉన్నత ఉద్యోగాన్ని త్యజించిన నళినికి మాత్రం తిరిగి ఉద్యోగం ఇవ్వడంలో అభ్యంతరాలు ఎందుకుండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం రాజీనామా చేసిన నాయకులకు పదవులు వచ్చినప్పుడు, నళినికి ఎందుకు అన్యాయం జరగాలని అన్నారు. తిరిగి ఉద్యోగంలో చేరడానికి నళిని సుముఖంగా ఉంటే, వెంటనే ఆమెకు ఉద్యోగం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# రైస్ మిల్లులపై ఐటి కొరడా

## 2వ రోజు ఐటీ దాడులు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం, మండలంలోని రైస్ మిల్లులపై రెండవ రోజు శుక్రవారంఆదాయ పన్ను శాఖ (ఐటీ ) అధికారులు పలు మిల్లులలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ శాఖ పరిధికి చెందిన సుమారు 40 మంది అధికారులు ఐదు బృందాలుగా విడిపోయి యాదగిరిపల్లి శివారులో ఉన్న సాయి జయలక్ష్మి, ఆర్ఎస్పి, సూర్య, వైష్ణవి, సాంబశివ మిల్లులతో పాటు ధాన్యం నిలువలున్న గోదాములను సైతం తనిఖీ చేసినట్లు సమాచారం. సందర్భంగా అధికారులు ప్రధాన గేటును మూసివేసి, మీడియాను అనుమతించకుండా, వివరాలేవీ వెల్లడించకుండానే గోప్యంగా ఉంచారు. ఆయా మిల్లుల్లోని ధాన్యం క్రయవిక్రయాలు, ధాన్యం నిల్వలను రికార్డులను రెండు రోజులపాటు పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించినట్లు సమాచారం. ఆయా మిల్లుల ఆదాయం ఆదాయ పన్నుల చెల్లింపుల్లో ఏమైనా అవకతవకలు జరిగాయా అని, బ్యాంకు లావాదేవీలను చూసినట్లు సమాచారం. కొన్ని రికార్డులను స్వాధీనపరచుకొని తమ వెంట తీసుకెళ్లినట్లు తెలిసింది. గత నవంబర్ 16న మొదటిసారి మిర్యాలగూడలో ఐటీ అధికారులు దాడులు జరిపారు. మూడు రోజులకు కొనసాగిన ఆదాడుల్లో పలు మిల్లులలో, మిల్లుల యజమానుల ఇళ్ళలో, ఆఫీసులు, మరో కాంట్రాక్టర్ ఇంట్లో సోదా చేశారు. ఇది ఇలా ఉంటే అసలు ఐటీ దాడుల్లో మిల్లులలో అక్రమాలు ఏమన్నా జరిగాయా? అంత సక్రమంగానే ఉందా అనే విషయాలు మాత్రం బయటకు రాకపోవడం గమనార్హం.

# 18న భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి కల్యాణోత్సవం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి కళ్యాణోత్సవాన్ని ఈ నెల 18న కర్మనోఘాట్ హనుమాన్ దేవాలయం సమీపంలోని ఏపీఆర్ గార్డెన్స్లో నిర్వహిస్తున్నట్లు శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి వ్యవస్థాపకురాలు కాసుల అనసూయ, అధ్యక్షులు షాబాద్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కురవి వీరభద్రస్వామి దేవాలయం ఎంతో ప్రతిసిద్ధిగాంచిందని, నగరంలో స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించడం ద్వారా ఇక్కడి భక్తులకు స్వామి వారి సేవ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. కల్యాణం కోసం నమూనా ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేయించామన్నారు. భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కల్యాణానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు సింగంశెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్, టీపీసీసీ ఓబీసీ విభాగం ఉపాధ్యక్షులు కట్టెల సుభాష్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు బూరం శంకర్, న్యాయ సలహాదారులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రాండ్ పేరెంట్స్ డే





యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

కేంద్రీయ విద్యాలయ -భువనగిరి నందు కేంద్రీయ విద్యాలయ 60 వ ఆవిర్భావ దినోత్సవం మరియు గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పిల్లల గ్రాండ్ పేరెంట్స్ హాజరయ్యారు. ఈ సందర్భమున ప్రిన్సిపాల్ చంద్రమౌళి స్కూల్ యొక్క చరిత్ర గురించి మరియు పిల్లల పెంపకంలో గ్రాండ్ పేరెంట్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

# చదువుతో ఉన్నత స్థాయికి ఎదగాలి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

బాలికలు విద్యతో ఉన్నత స్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ పిఒ ఆర్.మమత కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి పఢావో బేటి బచావో కింద అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. చదవాలని ఉన్నత స్థాయికి ఎదిగాలని కోరారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎవరైనా పిల్లలను హింసిస్తే 1098కు టోల్ ఫ్రీ కాల్ కు ఫోన్ చేయాలని కోరారు. సమావేశంలో సూపర్వైజర్లు బి. రాధిక, నసిమాబేగం, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాఘవేందర్, ఉపాధ్యాయులు రావురాల అంజయ్య, పద్మ, రమాదేవి, అంగన్వాడీ టీచర్స్ సైదాబి, అరుణ, మనెమ్మ, అంజమ్మ, కిష్టమ్మలు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోండి

## సిఐటియు నాయకులు డిమాండ్.


**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



గరిడేపల్లి మండలంలో ఎమ్మెస్ భవన్ లో మధ్యాహ్న భోజన కార్మికుల జనరల్ బాడీ సమావేశం వెంకటరమణ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయు నాయకులు యాకూబ్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఏజెన్సీలో బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని ఎంఈఓ చత్రు నాయక్ కలవగా అన్ని ఎస్టీఓలో జమ చేశామని వారు చెబుతున్నారు. కార్మికులకు మాత్రం బిల్లులతో పాటు వేదనాలు కూడా పెండింగ్ లో ఉన్నాయని నూతన ప్రభుత్వమైన ఆలోచించి వెంటనే బిల్లులు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలి యాకూబ్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేలు ఇస్తామని హామీనిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఈ ఏజెన్సీలు మంచి పౌష్టికాహారంతో పిల్లలకు వంట చేస్తున్నారని మెనూ చార్జీలు కూడా పెంచాలని ఒక గుడ్డు 7 రూపాయలు అవుతున్నాయన్నారు. పాత ప్రభుత్వం ఐదు రూపాయలు చొప్పున ఇచ్చారని ఏజెన్సీలు లబోదిబోమంటున్నాయని యాకూబ్ అన్నారు. వెంటనే పాత బిల్లులు చెల్లిస్తూ ఇచ్చిన హామీ ప్రకారం పదివేల రూపాయలు గౌరవ వేతనం చేయాలని యాకూబ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగమణి సైదమ్మ విజయ నాగేంద్ర లక్ష్మి మంగమ్మ భవాని తదితరులు పాల్గొన్నారు.

# "ఆటో అన్నకు ఆసరా కావాలె.!

తెలంగాణ రాష్ట్ర రవాణా నెట్వర్క్ లో ఆటోలు పాత్ర కీలకం నగరాల్లో సులభంగా అందుబాటులో ఉండే పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆటో రిక్షా రాష్ట్రంలో స్వయం ఉపాధి పొందుతున్న ఆటో డ్రైవర్లతో పాటు వారి కుటుంబాలు నేడు ఆర్థిక భారంతో సతమతం అవుతున్నాయి ఆటోవాలాలు చాలీ చాలని ఆదాయంతో బతుకులను లాక్కోస్తున్నారు రెక్కాడితే కానీ తొక్కాడని ఆటో డ్రైవర్ పొద్దున లేచింది మొదలు ఏ గల్లీలో ప్రయాణికులు దొరుకుతారా అని ఆశతో ఎదురు చూస్తుంటాడు పేదరికాన్ని ధైర్యంగా ఎదిరించే ఆటో అన్న ఇరుకు సందులోకి సైతం చోచ్చికోనిపోయి ప్రయాణికులను ఇంటికి చేరుస్తాడు ప్రస్తుతం తెలంగాణలో ఆటో డ్రైవర్లు వారి జీవనోపాధిని ప్రభావితం చేసే సవ్వాళ్ళను ఎదుర్కొంటున్నారు.



## "వెంటాడుతున్న ఆర్థిక సమస్యలు..!!

ఆటో డ్రైవర్లు తమ సొంత ఆటో లేకపోయినా వాటిని అద్దెకి తీసుకొని జీవన ఉపాధి పొందుతున్నారు దశాబ్దాల కాలం పాటు ఆటో డ్రైవర్ ఉత్తిలో కొనసాగుతున్న కనీస ఆర్థిక భద్రత కూడా లభించడం లేదు ప్రభుత్వ ఆర్థిక సంస్థలు కూడా వారికి రుణాలు అందించడానికి వెనకాడుతున్నాయి ఆటోల మరమ్మత్తుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీకి రుణాలు తీసుకుని తిరిగి చెల్లించలేక అవస్థలు పడుతున్నారు ఆటోడ్రైవర్లు తరచుగా అనారోగ్యం బారిన పడుతున్నారు ఆటో డ్రైవర్లు ఎక్కువగా దుమ్ము ధూళి శబ్ద కాలుష్య వాతావరణం లో గడుపుతారు ఆటో డ్రైవర్లు కు కూడా ఈఎస్ఐ ఫెసిలిటీని అమలు చేసినట్లయితే వారికి కొంత ఆరోగ్య భద్రత లభిస్తుంది.

**ముత్యాలరమేష్**
**(సామాజిక కార్యకర్త)**
**(సేకరణ డైలీ న్యూస్ పేపర్)**

# నేడే రామన్నపేటలో విద్యుత్ గ్రీవెన్స్ డే

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



విద్యుత్ వినియోగదారుల సమస్యలపై రామన్నపేట పట్టణ కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో నేడు సీజీ ఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసాల్ ఫోరం) హైదరాబాద్ ఆధ్వ ర్యంలో నిర్వహించనున్నట్లు రామన్నపేట ఏడీఈ సీహెచ్. నరేష్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారానికి హాజరయ్యే వినియోగదారులు ఆధార్ కార్డు, కరెంటు బిల్లు రసీదు తీసుకురావాలని చెప్పారు. నేడు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గ్రీవెన్స్ డే నిర్వ హించనున్నట్లు చెప్పారు. రామన్నపేట సబ్ డివిజన్ పరిధిలోని రామన్నపేట, వలిగొండ మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హరికృష్ణ సామాజిక సేవలు అభినందనీయం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



చిట్యాల మండలం లోని వట్టిమర్తి గ్రామానికి చెందిన మేడి హరికృష్ణ చేస్తున్న సామాజిక సేవలు అభినం దనీయమని ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న అన్నారు. గురువారం నాడు హైదరాబాదులో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరికృష్ణ జిల్లా యువజన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శిగా ఉండి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తు దన్నారు. అన్ని గ్రామాలలోని యువకులు సామాజిక సేవ కార్యక్రమంలో ముందుండాలని కోరారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



గరిడేపల్లి మండల పరిధిలోని కొండయ్య గూడెం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంపీ నిధులతో, సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన గానుగుబండ ఎంపీటీసీ పాకాల పరమేష్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పరమేష్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతోనే ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని రాబోయే రోజుల్లో మన మంత్రి ద్వారా మన గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరస్వామి, నీటి సంఘం మాజీ చైర్మన్ కందుల కోటిరెడ్డి,గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, నెంబర్ నాగిరెడ్డి, కొండయ్య గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, గానుగబాండ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేంద్రబాబు, మాజీ ఎంపీటీసీ వెంకటరెడ్డి, ప్రతాప్ రెడ్డి, అంజిరెడ్డి, దస్తగిరి, అదం, గోపిరెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వీరబాబు, వీరారెడ్డి, ఒబిరెడ్డి, ప్రజలుపాల్గొన్నారు.

# విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించాలి





## తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య, పథకాల ద్వారా మెరుగైన విద్య అందించాలి, : పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకటి కరుణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించాలని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకటి కరుణ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులతో హైదరాబాద్ నుండి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ఎస్సీఈఆర్టి రాధా రెడ్డిలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా వాకటి కరుణ మాట్లాడుతూ పిల్లల్లో విద్యాసామర్థ్యాలను పెంచడానికి గత రెండు నెలల క్రితం రాష్ట్రవ్యాప్తంగా ఒకటి నుండి 5వ తరగతి వారికి తొలిమెట్టు, 6 నుండి 9వ తరగతి వారికి ఉన్నతి, పదవ తరగతి వారికి లక్ష్య అనే ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని తద్వారా పిల్లలు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరచడం జరుగుతుందని అన్నారు,ఈనెల 12 నుండి 10, జనవరి 24, వరకు అకాడమిక్ బబ్లు అనే కార్యక్రమం ద్వారా పిల్లలను విద్యాసామర్థ్యాలను పెంచడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాల విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా స్కూల్ వివరాలను తెలుసుకొని తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను డీఈవో లకు సూచించారు,జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు తొలిమెట్టు, లక్ష్య, ఉన్నతి ల ద్వారా పిల్లల కు అత్యుత్తమమైన విద్యాబోధనలు అందించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా పక్కా ప్రణాళికతో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఈఓ వాసంతి, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. తొలిమెట్టు ఉన్నతి లక్ష్య కార్యక్రమాల అమలు పై శుక్రవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ పాఠశాల విద్యా సంచాలకులు దేవసేన ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి జూమ్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రాథమిక దశలో 75% మంది విద్యార్థులకు పూర్తి స్థాయి విద్యా ప్రమాణాలు ఉండటం లేదని తొలిమెట్టు కార్యక్రమాన్ని గత సంవత్సరం ప్రారంభించామని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా మొదటి సంవత్సరం మంచి ఫలితాలు వచ్చాయని, దీనిని కొనసాగిస్తూ మరింత మెరుగైన ఫలితాల సాధన దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా కనీస విద్యా ప్రమాణాలు అందే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని అన్నారు.

ప్రాథమిక స్థాయి పిల్లలకు అక్షరాలను గుర్తించడం చిన్న చిన్న వ్యాసాలు చదవడం బేసిక్ మాథ్స్ తదితర అంశాల పై పిల్లలను భాగస్వామ్యం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన జరిగే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. జిల్లాలో ప్రాథమిక విద్యార్థుల విద్యా ప్రమాణాలు పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు పరిక్షించి యాప్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రతిరోజు పిల్లలు చదివే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాలలో ప్రత్యేకంగా రీడింగ్ పిరియడ్ ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్ గ్రంథాలయాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి చదివే విద్యార్థుల కోసం ఉన్నతి కార్యక్రమాన్ని రూపొందించామని వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి సంపూర్ణంగా విద్యార్థులకు వివరించేందుకు ఉన్నతి కార్యక్రమం తోడ్పడుతుందని దీనికోసం ప్రత్యేకంగా విద్యార్థులకు వర్క్ బుక్ టీచర్లకు హ్యాండ్ బుక్కులు కేటాయించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2 వేల ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10వ తరగతులలో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించామని, జనవరి మొదటి వారం నాటికి పూర్తిస్థాయిలో ప్రతి ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లో ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ అసెంబ్లీ సాధారణ ఎన్నికల సందర్భంగా పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేసినట్లు, అట్టి వాటిని పెయింటింగ్ మరమ్మతులు కనీస మౌళిక సదుపాయాల కల్పన చేసి చైల్డ్ ఫ్రెండ్లి గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. నమోదులు లేక మూతబడిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీల్లో పిల్లలు ఎక్కువగా ఉన్నట్లు, వారి కోసం పాఠశాలల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. డిజిటల్ తరగతులను పూర్తి స్థాయిలో వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. తొలిమెట్టు కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు చేపట్టి అమలును సమీక్షించినట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ఎంఓ రాజశేఖర్ ఏఎంఓ రవి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేత..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ పురపాలక పరిధి బహదూర్ పల్లి మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బహదూర్ పల్లీ నివాసులు క్రి.శ.ఎల్లుగారి యాదయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్. శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, నరసింగం. భారత్ కుమార్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మున్సిపాలిటీ. యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు శ్రావణ్, శ్రీనివాస్, జనార్ధన్, మల్లేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత శివాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

శ్రీశైలం దేవస్థానం లోని వెలమ అసోసియేషన్ ట్రస్ట్ సభ్యుడు గొట్టుముక్కల నాగేశ్వరరావు పావని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం కూకట్పల్లి పాత శివాల యం లో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీగల పాండురంగారావు, ప్రభాకర్ గౌడ్, ఆలయ నిర్వాహకులు నరసింహులు గౌడ పాల్గొన్నారు.

## రామచందర్ పటేల్ నివాసంలో అయ్యప్ప మహా పడి పూజ లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్.

శేరిలింగంపల్లి. అక్షిత ప్రతినిధి.. మియాపూర్ బండారు రామచందర్ పటేల్ నివాసం వద్ద అయ్యప్ప మహా పడి పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ తన అనునాయులతో కలసి స్వామీ వారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూన సత్యం గౌడ్ వీరేందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, కుమార్ యాదవ్, భిక్షపతి నేత, తాండ్ర రామ్ చందర్ గౌడ్, తిరుపతి, ఇలియాస్ షరీఫ్, రామకృష్ణ గౌడ్, రవికుమార్ గౌడ్ పాల్గొన్నారు.



# గజ్వేల్ ప్రజలకు అందుబాటులో ఉంటా

## బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్



**కొండపాక డిసెంబర్ 15 అక్షిత న్యూస్**

ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షులు మన్నెం శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కుకునూరు పల్లి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఆత్మీయ పలకరింపు సభలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రివర్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మెదక్ ఎంపీ సీటు కచ్చితంగా గెలుస్తామని కెసిఆర్ డబ్బు , మద్యం,అధికారం బలంతో మాత్రమే గజ్వేల్ లో గెలిచారని గజ్వేల్ లో కేవలం ఈటల రాజేందర్ కాకుండా ప్రజలు, న్యాయం ,ధర్మం అన్ని ఓడిపోయాయి అన్నారు . గజ్వేల్ లో ఎవరూ లేకపోయినా నేనిచ్చిన పిలుపుతో రేపటి మానేత ఈటెల అని 66653 ఓట్లు బిజెపికి వేశారన్నారు. ఓటమి చెందినప్పటికీ గజ్వేల్ ప్రజలకు అందుబాటులోనే ఉంటానని హామీ ఇచ్చారు. రేపటి పంచాయితీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసం బిజెపి నాయకులకు, కార్యకర్తలకు తన వంతు సహకారం చేస్తా అన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా, పదవి ఉన్నా లేకపోయినా నా బతుకంతా కొట్లాటనే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, స్వరాష్ట్రంలో అనేకమంది ముఖ్యమంత్రులు కొట్లాడిన బిడ్డను అన్నారు.ఏది ఏమైనప్పటికీ తెలంగాణ ప్రజలు సునామీ ఓట్లతో కేసీఆర్ ను గద్దెదించారన్నారు. కేసీఆర్ అహంకారంతోనే పదేళ్ల అధికారం కుప్పకూలిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలు అంటేనే మోడీ ఎన్నికలు అని దేశ ప్రజలు మాట్లాడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వేరే వారే పార్టీలకు ఓట్లు వేసినా కానీ పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం ఖచ్చితంగా బిజెపికి మాత్రమే ఓట్లు వేస్తామని ప్రజల్లో ఉత్సాహంతో ఉన్నారన్నారు. రాబోయే మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కచ్చితంగా బిజెపి గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం గురువారెడ్డి, నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గడ్డమీది రామస్వామి, కొండపాక ఉప సర్పంచ్ ఆరే భాస్కర్, అంకిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బడేకొల్ నర్సింహులు, మరియు ఉమ్మడి కొండపాక మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత




**అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం 15**

ఘట్కేసర్ మండలం ప్రతాప్ సింగారం లో 378,సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాల ను శుక్రవారం కూల్చేసిన ఘట్కేసర్ తహసిల్దార్ కృష్ణ మరి యు తన సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారు ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కృష్ణ హెచ్చరించారు.

# జనవరి చివరి కల్లా బయో మైనింగ్ ప్రక్రియ పూర్తి చేయండి ::

## బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**వరంగల్,అక్షిత బ్యూరో :**

బయో మైనింగ్ ప్రక్రియలో వేగం పెంచి జనవరి చివరి కల్లా పూర్తి చేయాలని జీ డబ్ల్యూ ఎం సీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా పరిధి 46వ డివిజన్ రాంపూర్ డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా కొనసాగుతున్న పని తీరును యార్డ్ లో కలియ తిరిగి క్షేత్ర స్థాయి లో పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ బయో మైనింగ్ ద్వారా చెత్త ను నిర్వీర్యం చేస్తు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. డంప్ యార్డ్ లో 3 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త నిల్వ ఉండగా, ఇప్పటివరకు ఒక లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల చెత్త (సుమారు 50%) బయో మైనింగ్ ద్వారా ఇప్పటికీ నిర్వీర్యం చేయడం జరిగిందని అన్నారు. మిగిలియున్న సుమారు 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల చెత్తను వచ్చే జనవరి చివరి నాటికి పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేసేలా వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ప్రతిరోజు సుమారు 1600 మెట్రిక్ టన్నుల చెత్త ప్రాసెసింగ్ జరుగుతున్నదని, షిఫ్ట్ లను, యంత్రాలను, మెన్ అండ్ మెటీరియల్ ను పెంచి ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యాన్ని సకాలంలో చేరుకోవాలన్నారు చెత్త బయో మైనింగ్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండ కనీస ప్రమాణాలు పాటించాలని అన్నారు. వెలుబడిన అంత్య ఉత్పన్నాలను, ఆర్ డి ఎఫ్ లను సిమెంట్ ఫ్యాక్టరీ లకు పంపడంతో పాటు వ్యవసాయ శాఖ ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించి పొలాల్లో మెన్యూర్ (ఎరువు)గా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,ఈ.ఈ.సంజయ్ కుమార్,డి.ఈ సంతోష్ బాబు,ఏఈ లు వెంకటేశ్వర్లు, సంతోష్ తో పాటు సైట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక సాగు వైపు అన్నదాతలు!...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు,సంప్రదాయ సాగు పద్ధతుల నుంచి ఆధునిక వ్యవసాయం వైపు మళ్లుతున్నా, అన్నదాతలు, ఇటీవల కాలంలో పల్లెల్లో నూతన వ్యవసాయం, యంత్రాల వినియోగం, అమాంతం పెరగడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. బచ్చన్నపేట మండలంలోని బండనాగారం, గ్రామంలో రైతు మానేపల్లి రాజు, బత్తిని రాజులు, ఆధునిక సాగు వైపు అన్నదాతపల్లెల్లోనూ నూతన వ్యవసాయం, యంత్రాల వినియోగంఓ వైపు మల్చింగ్, డ్రిప్, పాలీహౌస్‌లవైపు అమితాసక్తిమరోవైపు నాట్లు, కోతలు, నూర్పిడి పనుల్లోనూ మెషీన్లుఇంకోవైపు వాణిజ్య పంటలపై పెరుగుతున్న మక్కువస్థానికంగానే అందుబాటులోకి పంట కోసేందుకు హార్వెస్టర్లు సంప్రదాయ సాగు పద్ధతుల నుంచి ఆధునిక వ్యవసాయం వైపు మళు తున్నా, అన్నదాతలు ఇటీవల కాలంలో పల్లెల్లో నూతన వ్యవసాయం, యంత్రాల వినియోగం వినియోగం అమాంతం పెరగడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. గ్రామాల్లో గతంలో ఎన్నడూ చూడని విధంగా మల్చింగ్, డ్రిప్, పాలిహౌస్‌ల వంటివి అధికంగా కన్పిస్తున్నాయి. ఇంకోవైపు సాగు పద్ధత్లోనూ అనేక మార్పులు వచ్చాయి. విత్తనాలు విత్తే దగ్గర నుంచి నాట్లు వేయడం, కోతలు కోయడం, నూర్పిడి చేయడం వంటి అన్ని పనుల్లోనూ యంత్రాల వినియోగమే తప్ప మానవ ప్రమేయం లేకుండా పోయింది. ఇంకోవైపు వాణిజ్య పంటల వైపు అమితమైన మక్కువ పెరుగుతోంది. ఇటీవల ప్రభుత్వాలు సబ్సిడీ పథకం కింద అందించిన హార్వెస్టర్లు సహా వ్యవసాయ యంత్రా లన్నీ స్థానికంగా గ్రామాల్లోనే లభ్యమవుతుండడంతో సాగు పనుల్లో చాలా వరకూ యంత్రాల వినియోగం గణనీయంగా పెరిగింది.రైతు మానేపల్లి రాజు మాట్లాడుతూమా తాతలు ఆ పంటే వేశారు. మేమూ అదే పంట వేస్తున్నాం.అనే రోజులు కనుమరుగ య్యాయి. సాగునీటి వనరుల లభ్యత దగ్గర నుంచి విద్యుత్ సరఫరా, భూగర్భజలాల పెంపు, గత రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీలు, రైతుబంధు పంటల పెట్టుబడి సాయాలు, మద్దతు ధరల వంటివన్నీపద్ధతులను సమూలంగా మార్చివేశాయి. ఒకనాడు పొలం దున్నాలంటే ఎద్దులు, నాగళ్లు, అవసరమయ్యేవి. విత్తనాలు విత్తాలన్నా, నాట్లు వేయాలన్నా, కోతలు కోయాలన్నా, తూర్పార పట్టాలన్నీ కూలీలే చేయాల్సి వచ్చేది.అన్నదాతలందరికీ సబ్సిడీలపై యంత్ర పరికాలు, సమకూర్చడం, హలధారులందరూ వాటిని అందిపుచ్చుకోవడంతో వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులొచ్చాయి. సాగు పద్ధతులు ఆధునికత వైపు మళ్లాయి....



# ఓటర్లకు అనుకూలంగా కొత్తగా 3 పోలింగ్ కేంద్రాలు

### జ్యోతిలక్ష్మికి సర్పంచ్ ల విజ్ఞప్తి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలో ఓటర్లకు అనుకూలంగా కొత్తగా 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సర్పంచులు కోరారు. మిర్యాలగూడ మండలంలో పార్లమెంట్ ఎన్నికలకు మిర్యాలగూడ పట్టణం, మండలం పరిధిలో పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకై నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై శుక్రవారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి సమావేశం నిర్వహించారు. తొలుత సర్పంచుల, అనంతరం మిర్యాలగూడ మండల, పట్టణ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మండలంలోని కుర్యాతండాలోనూతనంగా పోలింగ్ కేంద్రం కావాలని సర్పంచ్ డి. కుర్యానాయక్, జటావత్ తండాలో కావాలని జె.బండానాయక్, గుబ్లికాలనీలో బూత్ కావాలని సర్పంచ్ బి. వెంకటరమణ చౌదరి కోరారు. అదేవిధంగా కాల్వపల్లి గ్రామం నుండి కాల్వపల్లి తండాకు, చింతపల్లి నుండి దుబ్బాతండాకు మార్చాలని సర్పంచులు అలెగ్జాండర్, జె.బాలు, రమణలు కోరగా మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి. చెన్నయ్యకు సమర్పిస్తానన్నారు. సోమవారం సమావేశం ఉందని ఆయన అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఎంపిఓ టీ. వీరారెడ్డి, కార్యాలయ సూపరింటండెంట్ పి.కరుణాకర్, ఎస్ఎలు జానీషరీఫ్, సిహెచ్. భరద్వాజ్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నూకల సరళా హనుమంతరెడ్డి , సిపిఎం నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఎం. రవినాయక్, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ అధ్యక్షుడు ఎండి. సలీం, బిజేపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరు శ్యామ్, ఆప్ నాయకులు ఎండి కుతుబుద్దిన్, మండల, పట్టణ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన బాహదూర్ పల్లి కాంగ్రెస్ నాయకులు...

మేడ్చల్, అక్షిత బ్యూరో : దుండిగల్ పురపాలక పరిధి బహదూర్ పల్లి కి చెందిన. దుండిగల్ మున్సిపల్ ఓ బి సి అధ్యక్షులు కుమార్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శుక్రవారం. తెలంగాణ ఉద్యమకారుడు. నేడు.మంత్రి రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా. కలిసి. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అందులో భాగంగా. పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ అలియాస్ సీతక్క తన నివాసంలో మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్ఛం చేతికి అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు షాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ పురపాలక కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు కుమార్. యాదవ్ ఆధ్వర్యంలో ఏ ఆర్ సాదు యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



# 27 లోగా ఖర్చుల వివరాలు అందించాలి

### అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలు డిసెంబర్ 27వ తేదీ లోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ రిటర్నింగ్ అధికారులను,సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోటీ చేసిన అభ్యర్థుల ప్రతి రోజూ నిర్వహించిన అకౌంట్స్ రిజిస్టర్లు, క్యాష్ రిజిస్టర్లు, బ్యాంక్ రిజిస్టర్లు,సమగ్ర వివరాలను నియోజకవర్గాల వారిగా సమీక్షిం చారు. సి 13 రిపోర్ట్స్, అనెక్సర్ లను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రొఫార్మాలలో నింపే విధానాన్ని రిటర్నింగ్ అధికారులు,సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారులు స్వయంగా పర్యవేక్షించాల న్నారు. ఎందుకంటే ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్లో ఎన్కోర్ ద్వారా సంబంధిత డాటాను నమోదు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి అర్. కిరణ్ కుమార్, రిటర్నింగ్ ఆఫీసర్లు రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి

### తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల ద్వారా మెరుగైన విద్య అందించాలి!..

### పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకటి కరుణ!!..

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



శుక్రవారం నాడు, రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులతో హైదరాబాద్ నుండి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ఎస్సీఈఆర్టి డైరెక్టర్ రాధా రెడ్డిలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా వాకటి కరుణ మాట్లాడుతూ పిల్లల్లో విద్యాసామర్థ్యాలను పెంచడానికి రాష్ట్రవ్యాప్తంగా ఒకటి నుండి 5వ తరగతి వారికి తొలిమెట్టు, 6 నుండి 9వ తరగతి వారికి ఉన్నతి, పదవ తరగతి వారికి లక్ష్య అనే ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని తద్వారా పిల్లలు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరచడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి ఉద్దేశించి ఈనెల 12 నుండి 10, జనవరి 24, వరకు 'అకాడమిక్ బబుల్ ' అనే ప్రత్యేక కార్యక్రమంను రూపొందించామని, దాని ద్వారా విద్యార్థుల్లో ధారాళంగా చదువడం, రాయడం, విషయాల వారి పూర్వ భావనల జ్ఞానాన్ని పెంపొందించి అభ్యసన ఫలితాలను సాధించడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాల విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా స్కూల్ వివరాలను తెలుసుకొని తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను డీఈవో లకు సూచించారు,జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు తొలిమెట్టు, లక్ష్య, ఉన్నతి ల ద్వారా పిల్లల కు అత్యుత్తమమైన విద్యాబోధనలు అందించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా పక్కా ప్రణాళికతో కార్యక్రమాలను నిర్వహించడం జ రుగుతుందని ఆయన వివరించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఇన్చార్జి అదనపు కలెక్టర్ సుహాసిని, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఏఎంవో శ్రీనివాస్, ఉన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గంలోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో సర్దార్ పటేల్ చేసిన కృషి అపూర్వమని అన్నారు.ఆయన స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే కాకుండా ప్రస్తుత రోజుల్లో కూడా దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాలకై కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి, శంకర్ రెడ్డి, వినయ్, ఫణింద్ర, సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.